జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహ గ్రూప్ సభలకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 308 విశాఖపట్నం శనివారం 23 జులై 2022 8 పేజీలు వెల : 5.00



## కేంద్ర, రాష్ట్రం మధ్య...
# బియ్యం లొల్లి

విజయవాడ, జూలై 22, :వైసీపీ, బీజేపీ సయోధ్యకు ఫుల్ స్టాప్ పడింది. అందుకు తార్కాణాలు ఒక్కటొక్కటిగా బయట పడుతున్నాయి. నిన్న కాక మొన్న అఖిల పక్షంలో ఏపీ అప్పులను వేలెత్తి చూపిన కేంద్రం ఇప్పుడు కేంద్రం అందిచే ఉచిత బియ్యం పంపిణీ ఏపీలో నిలిచిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఈ ఉచిత బియ్యం పంపిణీ గత నాలుగు నెలలుగా నిలిచిపోయినా ఇప్పటి వరకూ కిమ్మనని కేంద్రం.. రాష్ట్రపతి ఎన్నిక ముచ్చట ముగియగానే వైసీపీ సర్కార్ పై బియ్యం పంపిణీ నిలిపివేతపై సీరియస్ అయ్యింది.బియ్యం లేవన్న సాకుతో ఏపీ సర్కార్ ఏప్రిల్, మే, జూన్ నెలలలో ఉచిత బియ్యం పంపిణీ నిలిపివేసింది. ఇప్పుడు జూలై నెలలో కూడా పరిస్థితి అదే. ఉచిత బియ్యం పంపిణీ నిలిపివేతపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా ఇంత కాలం కిమ్మనకుండా ఊరుకున్న కేంద్రం ఇప్పుడు మాత్రం సీరియస్ గా తీసుకుంది. మరో వైపు ఏపీ బీజేపీ నాయకులు కూడా స్వరం పెంచి విమర్శల తీవ్రతను పెంచారు. అక్కడితో ఊరుకోకుండా రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. కేంద్రం పేదల కోసం ఉచితంగా బియ్యం అందిస్తుంటే.. ఆ పేదల బియ్యాన్ని కూడా వైసీపీ సర్కార్ బొక్కేస్తోందంటూ బీజేపీ రాష్ట్ర నాయకులు చేస్తున్న విమర్శలపై జగన్ సర్కార్ స్పందించడం లేదు.కానీ పేదల బియ్యాన్ని వైసీపీ సర్కార్ నొక్కేస్తోందన్న విమర్శల వల్ల ప్రజా వ్యతిరేకత మరింత ఎక్కువ అవుతుందన్న ఆందోళన మాత్రం వైసీపీ వర్గాలలో వ్యక్తమౌతోంది. అసలు సంగతి ఏమిటంటే కోవిడ్ తో నష్ట పోయిన ప్రజలకు కొంత ఊరట కలిగించే ఉద్దేశంతో కేంద్రం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకం కింద ఉచిత బియ్యం పంపిణీ చేస్తోంది. 2022 మార్చితో ఉచిత పంపిణీ పథకం ముగిసినప్పటికీ దానికి కేంద్రం మరో ఆరు నెలలు పొడిగించింది. అంటే ఈ ఏడాది అక్టోబర్ వరకూ ఈ పథకం కొనసాగుతుంది.అయితే ఏపీలో మాత్రం ఉచిత బియ్యం పంపిణీ పథకం ఏప్రిల్ నుంచే నిలిచిపోయింది. వాస్తవానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుడికీ 5 కిలోల చొప్పున ఈ బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. కేంద్రం నుంచి ఇందుకకోసం బియ్యం సకాలంలో ఎలాంటి జాప్యం లేకుండా రాష్ట్రానికి చేరుతోంది. అయితే జగన్ సర్కార్ మాత్రం గత నాలుగు నెలలుగా బియ్యం నిల్వలు లేవనో.. సాంకేతిక సమస్యలనో సాకులుగా చూపుతూ బియ్యం పంపిణీకి తిలోదకాలిచ్చేసింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో సవ్యంగా ఉచిత బియ్యం పథకం అమలులో ఉన్నా, ఏపీలో మాత్రం మొండి చేయి చూపుతుండడం పట్ల కేంద్రం సీరియస్ అయ్యింది.

(మిగతా 2లో..)

## నిండుకుండలా శ్రీశైలం జలాశయం..



శ్రీశైలం ప్రజాపాలన ప్రతినిధి: శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో ఉంది. ప్రాజెక్టుకు 1,52,396 క్యూసెక్కుల నీరు వస్తుండగా 51,164 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఆనకట్ట గేట్లు ఎత్తడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 881.30 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు కెపాసిటీ 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుతం 195. 2102 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

## జగన్‌రెడ్డి ఎక్కువ రోజులు ఏపీలో ఉండలేక పారిపోతాడు: చంద్రబాబు



అమరావతిప్రజాపాలన ప్రతినిధి: సీఎం జగన్‌రెడ్డి ఎక్కువ రోజులు ఏపీలో ఉండలేక పారిపోతాడని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం అబ్బిరాజుపాలెంలో వరద ముంపు బాధితులను పరామర్శించారు. జోరు వర్షంలోనూ కాలినడకన వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ.. దొంగ ప్రభుత్వం ప్రజల ఆస్తులను కొట్టేసేందుకూ వెనకాడదన్నారు.జగన్‌రెడ్డి పిడిగుద్దులతో ప్రజలకు నరకం చూపిస్తున్నారన్నారు. ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తూ మత్యకారుల జీవనోపాధిని దెబ్బతీశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసి మహిళలను ఆర్థికంగా దెబ్బతీశారన్నారు. జగన్ మీటింగ్‌ల కోసం జనం కనిపించాలని డ్వాక్రా సంఘాలను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. బాదుడే బాదుడుతో నిత్యావసరాలు పెంచి మళ్లీ కట్టెల పొయిలను వాడేలా సీఎం జగన్‌రెడ్డి చేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

యలమంచలి మండలంలో..

పశ్చిమ గోదావరి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలైన యలమంచలి మండలం లక్ష్మీపాలెం గ్రామం, గంగలపాలెంలోనూ చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. రహదారి, రవాణా అంతంత మాత్రంగా ఉన్న ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన సాగుతుంది. లక్ష్మీపాలెంలో ట్రాక్టర్‌పై వెళ్లి గ్రామంలో బాధితులను పరామర్శించారు.చంద్రబాబు రాకతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం వరకూ వరద నీటిలోనే తాము ఉండాల్సి వచ్చిందని, ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేసిందని గ్రామస్తులు చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు.

## స్కూళ్ల నిర్వహణను పటిష్టం చేయాలి: జగన్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: టీఎంఎఫ్, ఎస్ఎంఎఫ్‌లను సమర్థవంతంగా వినియోగించుకుని స్కూళ్ల నిర్వహణను పటిష్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివరించారు. విద్యాశాఖపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల రెండో విడత పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సబ్జెక్టులు మరింత నిశితంగా అర్థం అయ్యేలా బోధించేందుకు ప్రతి తరగతిలో ఇంటరాక్టివ్ డిస్‌ప్లేలు లేదా ప్రొజెక్టర్లు పెట్టాలని, వీటి భద్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ బోధన సదుపాయాల వల్ల పిల్లలకూ, ఉపాధ్యాయులకూ మేలు జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్రపతి,ద్రౌపది ముర్మును కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఎంపీలు..



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: భారత 15వ రాష్ట్రపతిగా ఎన్నికైన ద్రౌపది ముర్మును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమార్, రామ్మోహన్ నాయుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పదవిని చేపట్టిన తొలి గిరిజన మహిళగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారని, ద్రౌపది ముర్మ కు హృదపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీపీఎఫ్ సొమ్మును ఎప్పటిలోగా జమ చేస్తారు?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు



ప్రజాపాలన ప్రతినిధి: అమరావతి :ప్రభుత్వ ఉద్యోగుల అకౌంట్‌లో నుంచి డ్రా చేసిన జీపీఎఫ్ సొమ్మును ఎప్పటిలోగా జమ చేస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది.దీనికి సంబంధించి ఆగస్టు 3వతేదీ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. పీఆర్సీపై కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం న్యాయస్థానం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా ఉద్యోగుల అకౌంట్లో నుంచి ప్రభుత్వం జీపీఎఫ్ సొమ్మును డ్రా చేసిందని పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకు వచ్చారు. సాంకేతిక లోపం కారణంగానే అలా జరిగిందని ప్రభుత్వం తరఫు న్యాయవాది వివరణ ఇచ్చారు. డ్రా చేసిన సొమ్మును ఉద్యోగుల అకౌంట్‌లో ఎప్పటిలోగా జమ అవుతుందో కౌంటర్ వెయ్యాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణ ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది.

## ఉజ్బెకిస్థాన్ వేదికగా పాక్ ప్రధానితో నరేంద్రమోదీ భేటీ?!



పాకిస్థాన్: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ హుస్సేన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే సెప్టెంబర్‌లో సమావేశమయ్యే సూచనలు ఉన్నాయి. ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌ఖండ్‌లో షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీవో) సదస్సు సెప్టెంబర్ 15,16 తేదీల్లో జరుగనున్నది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్రమోదీ హాజరు కానున్నారు.ఒకవేళ ఇద్దరు సమావేశంలో పాల్గొంటే దాదాపు ఆరేండ్ల తర్వాత రెండు దాయాది దేశాల ప్రధానులు ఒకే సదస్సులో పాల్గొనడం తొలిసారి అవుతుంది. ఈ సదస్సు సందర్భంగా ఇరు ప్రధానుల మధ్య ముఖాముఖీ భేటీలు ఉండవచ్చునని సమాచారం.షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సుకు హాజరు కావాలని పాక్ ప్రధాని షెహబాజ్ హుస్సేన్‌ను ఎస్సీవో సెక్రటరీ జనరల్ ఝాంగ్ మింగ్ కోరారు. ఈ మేరకు మూడు రోజుల పర్యటన కోసం పాకిస్థాన్‌కు వచ్చారని ది న్యూస్ ఒక వార్తా కథనం ప్రచురించింది. పాకిస్థాన్ ప్రధానితో భేటీ గురించి భారత్ తమను సంప్రదించలేదని ఉన్నతస్థాయి దౌత్యవర్గాలు చెప్పాయి. ఒకవేళ భారత్ కోరితే, పాకిస్థాన్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆ వర్గాల కథనం.షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో)లో చైనా, పాకిస్థాన్, రష్యా, భారత్, తజకిస్థాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిస్థాన్, కజకిస్తాన్ సభ్యదేశాలుగా ఉన్నాయి. సదస్సు ప్రాధాన్యాలను ఎస్సీవో నూతన అధినేత ఖరారు చేశారు. ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలు, దారిద్ర్య నిర్మూలన తదితర అంశాలపై సదస్సులో చర్చిస్తారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# కేశినేని నాని దారెటు..?



విజయవాడ, జూలై 22,:నిజమే.. అనుకుంటున్నట్లే జరుగుతుంది. టీడీపీ నుంచి బయటకు వచ్చేందుకు ఎంపీ కేశినేని నాని సిద్ధమవుతున్నారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పదలచుకున్న నేపథ్యంలో కేశినేని నాని భవిష్యత్ లోనూ టీడీపీని టార్గెట్ గా చేసుకుని సంచలన వ్యాఖ్యాలు చేయక మానరు. నాని రానున్న కాలంలో టీడీపీకి తలనొప్పిగా మారనున్నారన్నది యదార్థం. కేశినేని నాని ఎవరికీ బెదరడు. లొంగడు. తాను అనుకున్నది అనుకున్నట్లు చెప్పే రకం. మోటారు ఫీల్డ్ నుంచి రావడంతో మొరటుగా మాట్లాడతారని ఆయన సన్నిహితులే వ్యాఖ్యానిస్తారు. టీడీపీకి శత్రువుగా... అలాంటి కేశినేని నాని ఇప్పుడు టీడీపీకి క్రమంగా శత్రువుగా మారుతున్నారు. ఆయన టీడీపీని ఇరుకున పెట్టేలా కామెంట్స్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. ఢిల్లీలో ఆఫ్ ది రికార్డుగా కేశినేని నాని మాట్లాడినా అది బహిరంగంగానే ఆయన మాట్లాడే అవకాశాలు లేకపోలేదు. చంద్రబాబుకు పార్టీని గెలిపించే శక్తి, సత్తా లేదన్నది కేశినేని నాని అంటున్న మాట. చంద్రబాబు ఉన్నది ఉన్నట్లుగా చెప్పే వారి మాటలను నమ్మరని, బ్రోకర్లు, లోఫర్లు చెప్పే మాటలే వింటారని కేశినేని నాని ఘాటు వ్యాఖ్యలు చేయడం వెనక ఆయన మనసులో ఎంత పార్టీ అధినేతపై ఆగ్రహంతో రగిలిపోతున్నారో ఇట్టే అర్థమవుతుంది. తన మాట చెల్లుబాటు కాకుండా... ఒక పార్లమెంటు సభ్యుడిగా తన నియోజకవర్గంలో తన మాట చెల్లుబాటు కాకుండా పోయిందన్న బాధలో కేశినేని నాని ఉన్నారు. ముఖ్యంగా బోండా ఉమ, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నేతలు బుద్దా వెంకన్న, నాగుల్ మీరాలకు చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వడంపైనా కేశినేని నాని రగిలిపోతున్నారు. ఎంపీగా రెండో సారి గెలిచిన తనను కాదని గెలవలేని నేతల మాటలను చంద్రబాబు విన్నుంటారన్నది నాని భావన. తన కుమార్తెకు మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ నేతలు ఎవరూ తనకు సహకారం అందించలేదని సాక్షాధారాలతో చెప్పినా చంద్రబాబు చర్యలు తీసుకోకపోవడంపై నాని ఆగ్రహంతో ఉన్నారు. హైకమాండ్ పై... ఇక కేశినేని నాని సోదరుడు కేశినేని చిన్నిని అధినాయకత్వం ప్రోత్సహిస్తుండటంపై కూడా గుర్రుగా ఉన్నారు. తన ప్లేస్ లో సోదరుడిని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానం ఉంది. అందుకే నాని ఈ మధ్య ఫైర్ అవుతున్నారని సన్నిహితులు చెబుతున్నారు. నాని రాజకీయాలు గుడ్ బై చెప్పడం ఖ?యం. అదే సమయంలో టీడీపీలో జరుగుతున్న పరిణామాలను కూడా వివరించి వెళతారన్నది ఆయన సన్నిహితుల నుంచి వస్తున్న సమాచారం. అదే జరిగితే ఎన్నికల సమయంలో సొంత సామాజికవర్గానకి చెందిన కేశినేని నాని చంద్రబాబుకు రాజకీయ ఇబ్బందులు తెచ్చి పెట్టే అవకాశాలయితే కన్పిస్తున్నాయి. నాని ఊరికే వదలి వెళ్లే రకం కాదు. తానేంటో చూపించి రాజకీయాల నుంచి తప్పుకుంటారన్నది ఆయనను దగ్గర నుంచి చూసిన వాళ్లు అంటున్న కామెంట్. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మెగా ఫ్యాన్స్‌తో సీపీఐ నారాయణ ప్రశ్నలు



విజయనగరం, జూలై 22, :ఆ కామ్రేడ్ మళ్లీ ఏసేశారు?! రచ్చ రచ్చ అయ్యాక సారీ చెప్పేశారు కూడా. ఎందుకలా? ఆ కమ్యూనిస్ట్ నేతకు ఏమైంది. మెగా బ్రదర్స్‌పై కామెంట్స్ చేసి.. వాళ్ల ఫ్యాన్స్‌తో ఎందుకు పెట్టుకున్నారు? ఒకప్పుడు రాజకీయంగా అంటకాగి.. సన్నిహితంగా మెలిగిన వారిపై ఆ కమ్యూనిస్ట్ ఎందుకలా కామెంట్స్ చేశారు?అడుసు తొక్కనేల కాలు కడగనేల అనే సామెత అచ్చుగుద్దునట్టు ఈ ఉదంతానికి సరిపోతుంది. చిరంజీవిని రంగులు మార్చే ఊసరవెల్లి.. అని అంటూనే.. జనసేనాని పవన్ కల్యాణ్‌ను ఓ ల్యాండ్‌మైన్‌గా అభివర్ణించారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ. ఈ అంశంపై మెగా బ్రదర్ నాగబాబు ట్విటర్ వేదికగా కమ్యూనిస్ట్ నేతపై గట్టిగానే వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ తర్వాత చిరంజీవి అభిమానులు స్వరం పెంచారు. ఇంతలో నారాయణ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లడం.. ఆయన రాక గురించి తెలుసుకున్న చిరంజీవి ఫ్యాన్స్ రావులపాలెం దగ్గర అడ్డుకోవడం చక చకా జరిగిపోయింది. అప్పటికే నారాయణ క్షమాపణ చెప్పినా.. అభిమానులు వెనక్కి తగ్గలేదు. బాషా దోషంగా భావించాలని.. తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నట్టు చిరంజీవి అభిమానులకు చెప్పారు నారాయణ.సీపీఐ నారాయణకు ఇలాంటి వివాదాలు కొత్తకాదు. గతంలో గాంధీ జయంతి రోజున చికెన్ తినడంతో.. చికెన్ నారాయణగా పేరు పొందారు. ఇప్పటికీ కొందరు అదే పేరుతో నారాయణపై సెటైర్లు వేస్తారు కూడా. తాజా ఎపిసోడ్‌లో మరో గమ్మత్తు ఉంది. చిరంజీవితో సన్నిహితంగా ఉన్న సందర్భాలూ అనేకం ఉన్నాయి. కానీ.. అవి గుర్తుకు రాలేదో ఏమో.. ఒక్కసారిగా మాటల తూటాలు పేల్చి చేతులు కాల్చుకున్నారు.ఇక పవన్ కల్యాణ్ విషయానికి వస్తే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నారు. రాజకీయంగా పలు అంశాలపై కలిసి పోరాటం చేసిన చరిత్ర ఉంది. రాజధాని అమరావతితోపాటు అనేక అంశాలపై ఒకే స్వరం వినిపించారు. అలా మూడేళ్ల క్రితం అంటకాగిన నేతపై ఈ విధంగా నారాయణ మాటలతో చెలరేగిపోవడం చర్చగా మారింది. ఎన్నికల సమయంలో మిత్రులుగా ఉన్న నాయకులను.. పొత్తు విచ్ఛిన్నం కాగానే శత్రువులుగా చూడటం నారాయణకే చెల్లిందా? సైద్ధాంతిక విభేదాలు ఉండొచ్చు.. కానీ.. ఆ మాటున వ్యక్తిగత విమర్శలు చేయొచ్చా? పొత్తు ఉంటే మిత్రులు.. పొత్తు నుంచి బయటకు మరోలా చూడాలా? రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులు ఉండబోరనడానికి నారాయణ మాటలు తార్కాణమా? ఒక జాతీయ పార్టీకి జాతీయ నేతగా ఉన్న నారాయణ.. ఎందుకలా కామెంట్స్ చేశారు? ఇదే ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో చర్చగా మారుతోంది. రాజకీయ నేతలకు వ్యూహాలు ఉంటాయి. మాటలు ఆచి తూచి వదులుతారు. మరి.. నారాయణకి ఏమైందన్నదే ప్రశ్న.

## పడిపోతున్న జగన్ గ్రాఫ్

విజయవాడ, జూలై 22, :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రాఫ్ క్రమంగా తగ్గిపోతుందా? ప్రజలు ఆయనను విశ్వసించడం లేదా? ముఖ్యంగా మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు జగన్ ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ముఖ్యంగా అర్బన్ ఏరియాల్లో జగన్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత కనపడుతుంది. అందుకు సర్వేలు అవసరం లేదు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలే ఇందుకు నిదర్శనం. జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లకు పెద్దగా స్పందన రాకపోవడమే ఇందుకు ఉదాహరణగా చూప్వాల్సి ఉంటుంది. ప్రభుత్వంపై విశ్వసనీయత లేకనే ఎవరూ ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదని తెలిసింది. పట్టణాల్లో మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు అందించేందుకు జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లను నిర్మించాలని ప్రభుత్వం భావించింది. ప్రతి పట్టణంలోనూ ఈ రకమైన టౌన్ షిప్ లను ఏర్పాటు చేయాలని భావించింది. మధ్యతరగతి ప్రజల సొంతింటి ఇంటి కల సాకారామయ్యేందుకు ఈ టౌన్ షిప్ లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అందులో లే అవుట్లు వేయడమే కాకుండా అన్ని రకాలుగా వసతులు కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. అందుకోసం ఎంపిక చేసిన నగరాలలో టౌన్ షిప్ ల నిర్మాణం కోసం ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే ఈ స్మార్ట్ టౌన్ షిప్ ల కోసం ప్రజల నుంచి పెద్దగా స్పందన రాలేదని ప్రభుత్వ వర్గాల నుంచి తెలిసింది. దరఖాస్తులు అయితే వచ్చాయి తప్పించి, అందుకు తగిన సొమ్ములు ప్రజలు చెల్లించలేదని తెలిసింది. ఆన్ లైన్ దరఖాస్తుతో పాటు పది శాతం మొత్తాన్ని చెల్లించాలి. అగ్రిమెంటుకు ముందు 30 శాతం చెల్లించాలి. ఆరు నెలల తర్వాత మరో 30 శాతం, చివరిగా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసే సమయంలో చివరిగా 30 శాతం చెల్లించాల్సి ఉంటుంది. పూర్తిగా అభివృద్ధి చేసిన ప్లాట్లను లబ్దిదారులకు కేటాయిస్తారు. అయితే ముందుగా డబ్బులు చెల్లిస్తే ప్రభుత్వం ఇతర పథకాలకు వినియోగిస్తుందన్న అనుమానమూ మధ్యతరగతి, ఉద్యోగుల్లో రావడంతోనే పెద్దగా రెస్పాన్స్ రాలేదని తెలిసింది. ప్రభుత్వానికి డబ్బులు చెల్లిస్తే ఈ టౌన్ షిప్ లు అభివృద్ధి అవుతాయా? లేదా? అన్న సందేహంతోనే అనేక మంది వెనక్కు తగ్గారు. చంద్రబాబు హయాంలో అమరావతి వద్ద హ్యాపీ నెస్ట్ పేరుతో ఇలాగే డబ్బులు సేకరించారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత హ్యాపీ నెస్ట్ ను పక్కన పడేసింది. అక్కడ ధనిక వర్గాలు, ఎన్ఆర్ఐలు ఎక్కువగా కొనుగోలు చేశారు కాబట్టి పెద్దగా ఇబ్బంది ఎదురు కాలేదు. కానీ తాము కష్టపడి సంపాదించుకున్న డబ్బును ప్రభుత్వ పరం చేయడానికి ఇష్టపడటం లేదు. అనేక చోట్ల దరఖాస్తులు ఆహ్వానించినా పెద్దగా స్పందన రాలేదు. ఇది ప్రభుత్వంపై విశ్వసనీయత లేకపోవడమే కారణమంటున్నారు. అసలే అప్పులు చేస్తున్న సర్కార్ తమ డబ్బులను సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తే తాము ప్రభుత్వం ప్లాట్లు ఇచ్చేంత వరకూ వేచి చూడాల్సి ఉంటుందన్న కారణంతోనే ప్రజలు ఈ టౌన్ షిప్ లవైపు ఆసక్తి చూపడం లేదంటున్నారు. అందుకే వాటిని అధికారులు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదన్నది అధికార వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

## ఆదివాసి మహిళను రాష్ట్రపతి చేయటం మోడీకే సాధ్యం: బిజెపి సీనియర్‌నాయకులు,ప్రముఖన్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్



చీరాల, జూలై 22, ప్రజాపాలన : దేశంలోనే తొలిసారిగా రాష్ట్రపతి గా, ఒక ఆదివాసి మహిళను చేయగలగటం, భారతీయ జనతా పార్టీకే సాధ్యమని, గిరిజనులకు,దళితులకు పదవులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో దక్కటం, దేశానికే గర్వకారణమని, బిజెపి సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన, ఆదివాసి మహిళ ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఘనవిజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ నాయకులు చీరాల పురవీధులలో, ఆనందోత్సాహాలతో, నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంచిపెట్టి హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, కుల మతాలకతీతంగా, పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి, భారతీయ జనతా పార్టీ ప్రాధాన్యత నిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ తో పాటు, వారణాసి మల్లికార్జునరావు, శంకర్ శెట్టి నాగేశ్వరరావు, అరవపల్లి కుమార్, మేడికొండ భరణిరావు, బిట్రా శ్రీనివాసరావు, కాకుమను సుబ్బారావు, పి.నాగేశ్వరరావు రాజేంద్రకుమార్, స్వర్గం వెంకటేశ్వర్లు, గౌరబత్తుని జయశంకర్,వేముల సాయి, పి రాంబాబు, శవనం రామస్వామి రెడ్డి, తదితరు బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన



చీరాల, జూలై 22, ప్రజాపాలన : చీరాల 27వవార్డు, హరిప్రసాద్ నగర్-1 సచివాలయపరిధిలో జరిగిన, గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమానికి, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అనంతరం వార్డులో లబ్దిదారులను కలిసి, చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ సమస్యలు అడిగి తెలుసుకొంటున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,27 వవార్డు ఇన్చార్జ్ శిఖా సురేష్ ,డొక్కా ప్రవీణ్,రామ్ ప్రసాద్,అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,వైస్ ఛైర్మన్ జైసన్ బాబు ,కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు,బత్తుల అనీల్ ,గుంటూరు ప్రభాకర్ ,గొట్టిపాటి ఎబినైజర్ ,దేవరపల్లి బాబురావు, కొండ్రు బాబ్జీ,చుండూరి వాసు,జిల్లా వ్యవసాయమండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు,గోలి గంగాధర్ ,మల్లెల రాజశేఖర్,సల్లూరి అనిల్,మల్లిరామకృష్ణ,కోడూరి ప్రసాద్ రెడ్డి,కోలా శివ,కళ్యాణం విజయ ప్రకాష్ ,బోయిన రాఘవ,చిలుకోటి శ్రీను,గోలిరవి,షేక్ సుభాని, నాదెండ్ల కోటేశ్వరరావు,షేక్ మహమ్మద్,అక్కల శ్రీనివాసరెడ్డి,జమ్మి ప్రసాద్ రెడ్డి ,గడ్డం శ్రీనివాసరావు ,బుర్ల మురళి,మచ్చా సువార్త ,ఎర్లిపిల్లి రమణగారు,మున్నంగి అరుణ్ కుమార్ ,జిడుగు మస్తాన్ ,అందె కృష్ణ,ఖాదర్,యాతం క్రాంతి,వాసిమళ్ల బ్రదర్స్,బుర్ల సాంబశివరావు,గవిని నారాయణ,ధనుంజయ,పులి శ్రీనివాసరావు ,అద్దంకి రెడ్డి ,బుర్ల వెంకట్రావు,అబ్రహం,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్రం మధ్య... బియ్యం లొల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత బియ్యం పేదలకు అందించకుంటే రాష్ట్రం నుంచి ధాన్యం సేకరణతో పాటు బియ్యం పంపిణీని సైతం నిలిపివేస్తామని స్పష్టం చేసింది. ఈ విషయంలో అధికార వైసీపీని ఇరుకున పెట్టే విధంగా బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పేదల బియ్యాన్ని నొక్కేస్తున్నారని నినాదంతో నిరసన కార్యక్రమాలకు తెరలేపింది. ప్రధాని మోదీ కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఉచిత బియ్యం అందిస్తుంటే జగన్ సర్కారు అడ్డుకుంటోందని ఇలా ఉండగా కేంద్ర ఉచిత బియ్యం పంపీణీని నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అన్ని రాష్ట్రాల్లో అందించి ఇక్కడ మాత్రం మొండిచేయి చూపడం తగునా అని ప్రశ్నిస్తున్నారు. అటు లబ్దిదారులు సైతం ప్రభుత్వం తీరును గర్హిస్తున్నారు.

## రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**
**చీరాల రైతాంగానికి ఎమ్మెల్యే బలరామ్,**
**వైసిపిఇంచార్జ్ వెంకటేష్ లు కొండంత అండ**
**రైతులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి**



చీరాల, జూలై 22, ప్రజాపాలన : చీరాల మండలం లోని తోటవారి పాలెం గ్రామ పంచాయతీలో, చీరాల డివిజన్ స్థాయి ఆర్.బి.కె. ల వి.ఎ.ఎ.లకు, శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.చీరాల డివిజన్ పరిధిలోని, చిన్నగంజాం, వేటపాలెం, చీరాల మండలాల లోని, ఆర్ బి కే అధికారులకు, జరిగిన ఈ శిక్షణాకార్యక్రమంలో, గౌరవఅతిథిగా పాల్గొన్న వ్యవసాయసలహామండలి(ఆర్బికే) చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ,రైతాంగసంక్షేమం లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.నియోజకవర్గపరిధిలోని చీరాల,వేటపాలెం మండ లాల రైతాంగానికి, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణంవెంకటేష్‌లు, కొండంత అండగా ఉండి, రైతన్నల శ్రేయస్సు కై నిరంతర కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి ప్రశంసించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అర్హులైన రైతులందరికీ అందే లా, రైతు భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు.శిక్షణా కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల వి.ఎ.ఎ.లకు, పలు సలహాలు, సూచనలు అందజేశారు. శిక్షణ లో భాగంగా, ఆర్ బి కె అధికారులకు,వి ఎ.ఎ. లకు,వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్, విజయనిర్మల, ఏ.డి.ఏ. ఉషారాణి, మూడు మండలాల వ్యవసాయ అధికారులు, చీరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## కల్లబొల్లి కబుర్లతో ప్రజలను వైసిపి ప్రభుత్వం కష్టాలు పెడుతుంది: టీడీపీ నేతలు




పర్చూరు, జూలై 22, ప్రజాపాలన : కల్లబొల్లి కబుర్లతో, మాయ మాటలతో మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చిన,వైసిపి ప్రభుత్వం, ధరలను పెంచి పన్నుల పేరిట ప్రజలను కష్టాలు పెడుతుందని, తెలుగుదేశం పార్టీ యద్దనపూడి మండల అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి ఆవే దన వ్యక్తంచేశారు. టీడీపీ జాతీయఅధ్యక్షులు,నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు, నియోజకవర్గపరిధిలోని, యద్దనపూడిమండలం, శ్యామలవారిపాలెం గ్రామంలో,బాదు డే బాదుడు కార్యక్రమం నిర్వహించి, వైసిపి ప్రభుత్వం పన్నులు, నిత్యావసరధరలను భారీగా పెంచి, ఏ విధంగా భారం మోపుతుందో వివరిం చారు. మండల అధ్యక్షులు నల్లప నేని.రంగయ్య చౌదరి,శ్రీనివాస్ రెడ్డి,గోపాలకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ కథనాలు వస్తే కేసులు పెట్టాలి: సురేష్ కుమార్

అమరావతి: ప్రస్తుతం ఏపీలో జగన్ సర్కార్ ప్రభుత్వ పాఠశాలల విలీనం దిశగా అడుగులు వేస్తోంది. కొందరు పాఠశాలల విలీన ప్రక్రియను బహిరంగంగానే విమర్శిస్తున్నారు. విలీన ప్రక్రియ వల్ల ఉపాధ్యాయ పోస్టులు తగ్గే అవకాశం ఉందని కొంతమంది టీచర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్ డీఈవోలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల విలీనానికి వ్యతిరేకంగా పత్రికలలో కథనాలు ప్రచురితమైతే కేసులు పెట్టాలని ఆదేశించారు. స్కూళ్ల విలీనాన్ని విమర్శిస్తూ పత్రికల్లో వచ్చే వార్తలపై దృష్టి సారించాలని సూచించారు.

# సైబర్ నేరగాడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్.ఐ చినబాబు





జగ్గయ్యపేట జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవ ల కాలంలో సైబర్ నేరగాళ్ల భారీగా రెచ్చిపోతున్న సంఘటనలు అనేకం చూస్తూ ఉన్నాం వీరి ఉచ్చులో పడి చాలా మంది తమ ఖాతాలను ఖాళీ చేసుకుంటు న్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి అదే త రహాలో ఇటీవల కాలంలో మండల కేంద్రమైన చిల్లక ల్లు ప్రాంతంలో ఇలాంటి సంఘటన ఒకటి చోటుచేసు కుంది సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎందరో అమాయ కులు తమ డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అయితే ఇలా పోగొట్టుకుంటున్న డబ్బును తిరిగి రికవరీ చేయ టం పోలీసులకు సాహసమనే చెప్పాలి. కానీ చిల్లకల్లు పోలీసులు మాత్రం ఓ సైబర్ క్రైమ్ ను చేదించి డబ్బు ను రికవరీ చేశారు. గతంలో ఫిర్యాది సంజయ్ మహే శ్వరి అను అతను అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ లో మెటీరియల్ డిపార్ట్మెంట్లో మేనేజర్ గా పనిచేస్తున్న సమ యంలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తన డబ్బును పోగొట్టుకోవడం జరిగింది. ఆన్లైన్ వెబ్సైట్ లో ఫేక్ ఫో న్ నంబర్కు బలై తద్వారా సైబర్ నేరగాళ్లు అడిగిన ఓ.టీ.పి వివరాలు పలు దఫాలుగా తెలియజేసి 2.45 లక్షలు అమౌంట్ ను తన బ్యాంక్ ఖాతా నుండి పోగొ ట్టుకున్నాడు. దీనితో తాను మోసపోయానని గ్రహించి గత సంవత్సరం డిసెంబర్ నెలలో చిల్లకల్లు పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇటీవల చిల్లక ల్లు ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. ఐ చిన బాబు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సైబర్ నేరా లపై ప్రత్యేక దృష్టి సారించారు. తన వద్దకు వచ్చిన పి ర్యాడిదారుడికి భరోసా కల్పించి సంయమనం పాటించాలని ఖచ్చితంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చి పంపడమైనది. విజయవాడ సిటీ సి.పి శ్రీ కాంతి రా ణా తాతా ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, డి.సి. పి -1 శ్రీమతి మేరీ ప్రశాంతి పర్యవేక్షణలో, నందిగామ ఏ.సి.పి. శ్రీ నాగేశ్వర రెడ్డి అధ్వర్యంలో, జగ్గయ్యపేట సీఐ చంద్రశేఖర్ సూచనల మేరకు చిల్లకల్లు ఎస్. ఐ చినబాబు తన సిబ్బందిని వెంట బెట్టుకొని రాజస్థాన్ రాష్ట్రంలో దుర్గార్పుర్ జిల్లాలో ఆస్పుర్ తాలూకా లో పారడజానీ గ్రామంలో ఉంటూ అడ్డాగా చేసుకొని ఇటువంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాడిని వ్యయ ప్రయాసలకు లోనై అత్యంత చాకచక్యంగా అ రెస్ట్ చేసి అతని వద్దనుండి రూ 1,80,000/- అమౌం ట్ 2 సెల్ ఫోన్లను సీజ్ చేసి అతనిని రిమాండ్ కు పంపడమైనది. ఈ కేసులో అత్యంత చాకచక్యంగా వ్యవ హరించి సైబర్ నేరగాడిని పట్టుకున్న చిల్లకల్లు ఎస్. ఐ చినబాబుని మరియు వారి సిబ్బందికి ఏ.సి.పి చే తుల మీదుగా రివార్డు అందించడమైనది.

## విజేతను అభినందించిన టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి :ఈనెల 15.16.17 తేదీలలో వైజాగ్ లో శ్రీ సాయినాథ పైడిత ల్లి కళ్యాణమండపం నందు రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో14వ వార్డు విలి యంపేటకు చెందిన అన్నెపాక నరసయ్య కుమారు డు నవీన్ 53 కేజీల జూనియర్స్ విభాగంలో ద్వితీయ స్థానం ( సిల్వర్ మెడల్) ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో మాజీ శాసనసభ్యులు %ఠ% టిడి పి జాతీయ కోశాధికారి శ్రీ రామ్ రాజగోపాల్ తాత య్యని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా తాతయ్య నవీన్ ను అభినందిం చారు. ఈ సందర్భంగా నవీన్ శ్రీరామ్ తాతయ్యకి, కో చ్ లు దినేష్,. కొండకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెం కట్,మారేపల్లి శౌరి,మల్లెల కొండ, మల్లెల వెంకటి, మల్లెల కనకరాజు,సతీష్, దిలీప్, గోపి తదితరులు పాల్గొ న్నారు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పొంగుతున్న వాగులు వంకలు



వీరులపాడు జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి: మరో సారి వరుణుడు ఉగ్రరూపాన్ని చూపిస్తున్నారు వారం క్రితం కొద్దిగా శాంతించిన వరుణుడు తిరిగి మరల త న ప్రతాపాన్ని రెండు తెలుగు రాష్ట్రాల పై చూపిస్తు న్నది మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షా లు ఉంటాయని వాతావరణ శాఖ చెప్పింది ఈ నేప థ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేసింది పల్లంపల్లి కొణతాలపల్లి ఆర్ అండ్ బి రహదా రిపై వరద నీరు ప్రవహిస్తుంది.తెలంగాణలో భారీ వ ర్షం కురుస్తుండటంతో వైరా కట్టలేరుకు వరద వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా ముందస్తు చర్యలు భాగంగా పోలీసు సిబ్బంది ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.వైరా కట్టలేరు తమ సమీప గ్రామాలైన కొణతాలపల్లి, పల్లంపల్లి ,తాటిగు మ్మి ,నందలూరు, వెల్లంకి గ్రామాల్లోని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని తాసిల్దార్ గుడిశ విక్టర్ బాబు, ఎస్ ఐ సోమేశ్వరరావు తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి ఆషాఢ సారే కార్యక్రమం



కంచికచర్ల జూలై 22 ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక పెద్ద బజార్ నందు గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి ఈ నెల 24వ తేదీ ఆదివారం ఆషాఢ సారే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవస్థా నం కమిటీ చైర్మన్ దొడ్డ. జై నరసింహారావు, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసం పురస్కరించుకొని స్థా నిక ఆర్యవైశ్య సోదరుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ సారె అందజే య డం జరుగుతుందన్నారు కావునా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి పక్కన గ ల వినాయకుడి గుడి వద్ద నుండి ఉదయం పది గం టల నుంచి ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి దేవస్థానానికి వెళ్లడం జరుగుతుందన్నారు.

## ఉద్యోగంలో కమిట్మెంట్ కలిగిన వ్యక్తి శేఖర్

**వన్ టౌన్ సిఐ అశోక్ కుమార్...**



నరసరావుపేట.జూలై 22. ( ప్రజాపాలన ప్రతినిధి) హోంగార్డు గా 37 సంవత్సరాలు ఉద్యోగం బాధ్యతలు నిర్వహించి ఉద్యోగంలో కమిట్మెంట్ కలిగిన వ్యక్తి కుంపటి శేఖర్ అని నరసరావుపేట వన్ టౌన్ సీఐ అశోక్ కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ లో భువనచంద్ర టౌన్ హాల్ లో శుక్రవారం పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ శేఖరు బాధ్యతగా ఉద్యోగం చేస్తూ , బాధ్యతగా కుటుంబ బాధ్యతలు నిర్వహించారని అన్నారు. భార్య వాణి సహకారంతో 37 సంవత్సరాలు ఉద్యోగం బాధ్యతలు నిర్వహించారని అన్నారు. పోలీస్ ఉద్యోగంలో ఏ క్యాటరు వ్యక్తి అయినా ఉద్యోగం బాధ్యతగా చేపట్టాలని అన్నారు. తోటి ఉద్యోగస్తులలో గౌరవంతో పొందుతూ పోలీస్ అధికారు ల దృష్టిలో మంచి వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారని అన్నారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా ఏ సహాయమైనా చేస్తాను అన్నారు. గతంలో ఉద్యోగ విరమణ చేసిన ప్రసన్న భూదేవి కూడా మంచి ఆరోగ్యంగా ఉన్నారని వారు కూడా బాధ్యతగా ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొందేరని అన్నారు. ఆర్ ఐ రవి కృష్ణ మాట్లాడుతూ శేఖరు బాధ్యత గా ఉద్యోగం చేశాడని ఉద్యోగంలో మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. ఉద్యోగంలో వ్యతిరేకత లేకుండా తన డ్యూటీ చేసుకుంటూ అధికారుల మనలను పొందాడని అన్నారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఏం టి,నరసరావుపేట వన్ టౌన్ ఎస్సైలు సుబ్బారావు కృష్ణారావు, ట్రాఫిక్ ఎస్ఐ నాగేంద్ర రావు తదితర హోంగార్డులు పాల్గొన్నారు.

## గుమ్మళ్లదొడ్డి వేగుళ్ళమ్మ జాతరలో బోనాల పండుగ



గోకవరం జూలై 22 ప్రజా పలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో గ్రామ దేవత వేగుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా శుక్రవారం గ్రామంలోని మహిళలంతా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఏళ్ల తరబడి సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న అమ్మవారి జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామ దేవత వేగుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని లోకకళ్యాణం కోసం ప్రతి సంవత్సరం ఈ జాతరను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటామని తెలిపారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి.

## గంటేన పాటి కోటేశ్వరరావు రెండో వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం...



పల్నాడు జిల్లా. నరసరావుపేట జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) : గంటే నపాటి కోటేశ్వరరావు రెండవ వర్ధంతి సందర్భంగా నరసరావుపేటలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంటే నపాటి గాబ్రియేల్ మాట్లాడుతూ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పూనురి కృష్ణకుమారి ఎంతో కష్టపడి వృద్ధులకు సేవ చేస్తుందని ఆమెకు అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఎంతోమంది వృద్ధులకు ఆశ్రమం కల్పిస్తూ వారికి అన్ని సౌకర్యాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషకరమని అన్నారు .మా తండ్రిగారైన కోటేశ్వరరావు రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ ఆశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ కు మా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జి. కిరణ్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాలికి చస్రా చికిత్స చేయించుకున్న కార్యకర్తను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



గోకవరం జులై 22 ప్రజా పాలన ప్రతినిధి: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట జులై 22: జగ్గంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త యార్లగడ్డ నారాయణ ఇటీవల కాలికి చస్త్రా చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. నారాయణను పలకరించి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ . జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జేవియర్ గ్రూప్స్ అధినేత టిడిపి యువ నాయకులు జీను మణి బాబు గారు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు , జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు , జగ్గంపేట మాజీ ఉపసర్పంచ్ చెలికాని హరి గోపాల్ జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను, మండపాక అప్పన్న దొర, అడపా తాతాజీ దార్ల నానాజీ, రౌతు వీరబాబు, కోరాడ బాబురావు, ప్రేమ స్వరూప బుజ్జి, కొల్లు వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు జన్మదిన వేడుకలు

**హాజరైన సీఐ కనకారావు మరియు సిబ్బంది**





నందిగామ జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి స్థానిక ఎ మ్మెల్యే జగన్మోహన్ రావు జన్మదిన వేడుకలు అంగ రంగ వైభవంగానియోజకవర్గ పరిధిలో అనేక గ్రామాల లో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమాను లుజరుపుకున్నారు. అదేవిధంగా వైసీపీ పార్టీ కార్యా లయంలో అశేష జనవాహిని మధ్య ఎమ్మెల్యే పుట్టి నరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కా ర్యక్రమంలో భాగంగానాయకులు- కార్యకర్తలతో కలిసి ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేశారు. ముందుగా మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులు ఎమ్మెల్యే నివాళు లర్పించారుసర్వమత ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వదించిన వేద పండితులు - ముస్లిం మత పెద్దలు పాస్ట ర్ లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సోదరులపై ఎనలేని ప్రేమాభిమానాలు చూపిస్తున్న నందిగామ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలలో స్థానిక సీఐ కనకారావు మరియు పోలీ స్ సిబ్బంది వచ్చి ఆయనకు పుట్టినరోజు శుభాకాం క్ష లు తెలిపారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 23, జులై 2022

## నినాదాలు కాదు, విధానాలు కావాలి

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక అనిశ్చితి మాటలలో వివరించలేనంత ఆందోళనకర స్థాయిలో ఉంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూ. 80కి చేరింది. రూపాయి పతనాన్ని ఆపడానికి 1.5 లక్షల కోట్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని కుమ్మరించినా పరిస్థితిలో ఎటువంటి మెరుగుదలా లేదు. ముడిచమురు, బొగ్గు, ఆహార ధాన్యాలు వంటివాటి దిగుమతులు గణనీయంగా పెరిగి దేశం నుండి జరిగే ఎగుమతులు తగ్గాయి. దాంతో, విదేశీ మారక ద్రవ్యం వేగంగా హరించుకు పోతోంది. విదేశీ రుణం రికార్డు స్థాయికి చేరింది. ఫలితంగా విదేశీ చెల్లింపుల సమతౌల్యం దెబ్బతిని కరెంట్ ఖాతా లోటును నిర్వహించడంలో ఆర్థిక శాఖ సతమతం అవుతోంది. దేశంలో చిల్లర విపణి ధరలు, వంట గ్యాస్, కిరోసిన్, బొగ్గు ధరలు అదుపు తప్పాయి. అన్ని సరుకుల టోకు ధరల సూచీ 15 శాతం పైకి ఎగబాకింది. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత ఆర్థిక విధానాల కారణంగా దేశంలో పేద, మధ్య తరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారింది. చాలామంది కేంద్రం, రాష్ట్రాలు చేస్తున్న అప్పుల గురించే మాట్లాడుతున్నారుగానీ... కుటుంబాలు చేస్తున్న అప్పుల గురించి మాట్లాడ్డం లేదు. కోవిడ్ కారణంగా ఉపాధి కోల్పోయి గత్యంతరం లేక పేదలు, మధ్య తరగతి ప్రజలు అప్పుల ఊబిలో దిగిపోయారు.దేశం ఎదుర్కొంటున్న ఈ ఆర్థిక దుస్థితి హఠాత్తుగా వచ్చి పడింది కాదు. అలాగని కరోనా దెబ్బతోనూ, రష్యా ఉక్రెయిన్‌ల యుద్ధంతోనూ పూర్తిగా ఈ స్థితి దాపురించలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి స్థిరమైన ఆర్థిక విధానం లోపించడమే దీనికి ప్రధాన కారణం. ప్రధాని నరేంద్రమోదీ 2014లో అధికారం చేపట్టేనాటికి దేశ స్థూల ఉత్పత్తి (జీడీపీ) 7.4 శాతం వృద్ధిరేటుతో ఆరోగ్యకరంగానే ఉంది. పైగా, 2014 తర్వాత దాదాపు నాలుగేళ్లపాటు అంటే 2018 వరకు అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు కనిష్టానికి పడిపోయాయి. ఫలితంగా... కేంద్ర ఖజానాకు కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి.కానీ, ఈ అనుకూలతను ఆర్థిక రంగ పటిష్టతకు విని యోగించుకోవడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలం అయింది. 2016 నవంబర్‌లో నల్లధనం అరికట్టడం లక్ష్యంగా హఠాత్తుగా ప్రకటించిన పెద్దనోట్ల రద్దు ఓ విఫల కార్యక్రమంగా మిగిలి పోయింది. పెద్ద నోట్ల రద్దు వల్ల దేశంలోని అసంఘటిత రంగం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి తగ్గింది. నిరు ద్యోగం పెరిగింది. పెద్ద నోట్ల రద్దు తర్వాత భారత బ్యాంకింగ్ వ్యవస్థ విశ్వసనీయత సన్నగిల్లడంతో అనేక మంది డిపాజిట్‌దారులు తమ డబ్బును బ్యాంకుల నుండి ఉపసంహరించుకొని డాలర్ల రూపంలో విదేశీ బాంకుల్లో దాచుకున్నారు. అంటే, భారత బ్యాంకుల్లో ఉండాల్సిన డిపాజిట్లు విదేశాలకు తరలడం వల్ల 'రూపాయి'పై భారం పెరగడమే కాక.. దేశ ఆర్థిక ప్రగతికి గొడ్డలిపెట్టుగా పరిణమించింది. కోట్లాదిమందికి ఉపాధి కల్పించే దేశీయ అసంఘటిత రంగాలను దెబ్బతీయడమే పెద్దనోట్ల రద్దు విజయంగా మిగిలి పోయింది.స్థిరమైన పెట్టుబడులు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేస్తాయి. కానీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలనే తాపత్రయంతో నిబంధనలను పూర్తిగా సరళీకృతం చేశారు. వివిధ రంగాల్లో విదేశీ పెట్టుబడులను 50 శాతం నుంచి 90 శాతం వరకు అనుమతి ఇస్తున్నారు. మరో పక్క స్టాక్ మార్కెట్ లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులను (ఎఫ్ఐఐలు) ప్రోత్సహి స్తున్నారు. అయితే ఎప్పుడైతే రూపాయి విలువ క్షీణిస్తుందో... అప్పుడు స్టాక్ మార్కెట్‌ల నుండి ఎఫ్ఐఐల ఉపసంహరణ ఊపందుకుంటుంది. దీంతో మార్కెట్లు ఒక్కసారిగా కుప్ప గూలడం అనేకసార్లు చూశాం. డాలర్‌తో రూపాయి మారకం విలువ వేగంగా పతనం కావడంతో అనేక రంగాలలో ఈ దుష్ఫలితాలు కనపడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కు వగా అమెరికన్ డాలర్ చుట్టూ పరిభ్రమించడం వల్లనే ఈ దుస్థితికి ప్రధాన కారణం. అమెరికన్ డాలర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలతో భారత్ అధిక మొత్తంలో లావాదేవీలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా బంగారం, ఇతర విలాస వస్తువులను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవడం ఎక్కువైంది. ఇక, దేశాన్ని పన్ను ఉగ్రవాదం నుండి విముక్తం చేయడమే వస్తు సేవల పన్ను (జీఎస్టీ) లక్ష్యం అని చెప్పుకున్న ఎన్డీఏ ప్రభుత్వం హేతుబద్ధత లోపించిన ఆచరణతో ప్రజలపై పెనుభారం మోపింది.గత 8 ఏళ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకుల మొండి బకాయిలు కొండలా పెరిగిపోయాయి. 2014 జూన్ నాటికి దాదాపు 2 లక్షల కోట్లుగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల మొండి బకాయిలు ప్రస్తుతం 10 లక్షల కోట్లకు చేరాయన్న నివేదికలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడతాయి. మొండి బకాయిలు పేరుకుపోతున్నాయంటే అర్థం.. ఆర్‌బీఐ తన బాధ్య తను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నదనే. ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి భారీగా రుణాలు తీసుకొని విదేశాలకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలను వెనక్కి రప్పించి వారి ఆస్తులను జప్తు చేయించడంలో కూడా కేంద్రం విఫలం అయింది. కాగా, నష్టాల్ని తగ్గించు కోవడానికి ప్రభుత్వరంగ బ్యాంకులను విలీనం చేసే ప్రక్రియ చేపట్టడం అనేక విమర్శలకు గురైంది. తాజాగా, ఎస్‌బీఐ మినహా దేశంలోని అన్ని బ్యాంకులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఆలోచిస్తున్నారన్న వార్త ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్ని ప్రైవేటీకరిస్తే కలిగే అనర్థాలు అనేకం. ఉద్యోగ భద్రత లోపించడంతోపాటు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు వర్తించవు.ప్రధాని మోదీ 'డబుల్ ఇంజన్ గ్రోత్' వంటి పసలేని నినాదాలకు తాత్కాలికంగానైనా స్వస్తి పలికి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలి. జీఎస్టీని సరళతరం చేయాలి. రూపాయిని బలోపేతం చేసే చర్యలు చేపట్టాలి. నల్లధనాన్ని వెనక్కు రప్పించాలి. అధిక వ్యయంతో కూడిన దిగుమతులను నిలుపుదల చేసి వైవిధ్యభరితమైన ఎగుమతులపై దృష్టి పెట్టాలి. దేశంలోని మానవ వనరులను సద్వినియోగ పర్చుకొని పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం, ఉద్యోగ ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడంపైనే దృష్టి పెట్టాలి. రాష్ట్రాలను కలుపుకొని ఉమ్మడిగా దేశం ఎదుర్కొంటున్న ఈ అసాధారణ ఆర్థిక సంక్షోభాన్ని నివారించడానికి స్థిరమైన ఆర్థిక విధానాలతో తగిన కార్యాచరణ రూపొందించాలి.

# వాతావరణ వైపరీత్యాలలో మనుగడ



అసలే పాడు కాలం, ఆపై వాతావరణ మార్పు వైపరీత్యాలు ప్రపంచంపై విరుచుకు పడ్డాయి- ఒక పర్యావరణవేత్తగా ఆవేదన, ఆవేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేసి కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు నేను ఆ మాటలను వెనక్కు తీసుకుంటున్నాను. అసలైన పాడు కాలం వర్తమానమే, సందేహం లేదు. పర్యావరణ విధ్వంసం ప్రళయంలా పరిణమిస్తున్నందుకో లేక వరదలు, వడగాడ్పులు, కరువులు కాటకాలు, దావాగ్నులలో కోట్లాది ప్రజలు ప్రాణాలు, ఆస్తులను కోల్పోతున్నందుకో వర్తమానాన్ని నేను అలా నిరసించడం లేదు. నా బాధ అంతా మన జీవితాలు ఇన్ని విలయాల తాకిడికి గురవుతున్నా మనం మాత్రం ఇతరేతర వ్యవహారాల పైనే శ్రద్ధాసక్తులు చూపిస్తున్నామనే. కొత్త సాధారణ పరిస్థితుల్లో నూతనత్వం ఏమీ లేదన్నట్టుగా మనం ప్రవర్తిస్తున్నాం! మన నడవడికకు మీడియా అద్దం పట్టడం లేదూ? కాకపోతే నిత్యం సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల గురించిన వార్తలను నిన్నటి ఘటనలుగా చివరి పేజీలకు ఎందుకు నెట్టి వేస్తాయి? మనుగడకు వాటిల్లుతున్న ముప్పు కంటే మరేది ముఖ్యం? అస్సోంలో వరదల విషయాన్నే తీసుకోండి. మహావాహిని బ్రహ్మపుత్ర ప్రతి సంవత్సరం ఆ ఈశాన్య భారత రాష్ట్రాన్ని పెను వరదలతో ముంచెత్తటం పరిపాటి. అయితే ఈ ఏడాది బ్రహ్మపుత్ర భిన్నంగా వ్యవహరించింది. బ్రహ్మపుత్ర వరదలు 'సాధారణంగా' జూన్‌లో ఆరంభమవుతాయి. అయితే ఈ సంవత్సరం అవి ఏప్రిల్‌లోనే ప్రారంభమయ్యాయి. వర్షపాతం అంతకంతకూ అధికమై పోతోంది. రోజుల తరబడి కుంభవృష్టి సాధారణమైపోయింది. కేవలం మూడు నెలల వ్యవధిలో అస్సోంలోని 35 జిల్లాలూ అలాంటి కుంభవృష్టిని చవిచూశాయి. దాదాపు కోటి మంది ప్రజలు వరద బాధితులయ్యారు. అయినా మన జాతీయ మీడియా దృష్టికి అస్సోం ప్రజల వరద కడగండ్లు రాలేదు. మహా అయితే 'ఫిల్లర్' వార్తలతో సరిపెట్టాయి. జాతీయ మీడియా దృష్టి ఎంత సేపటికీ గువాహతి నగరంపైనే ఉంది. కారణమేమిటో తెలుసా? శివసేన తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఆ నగరంలోని ఒక హెూటల్‌లో బస చేయడమే. జలదిగ్బంధమైన గువాహతి నగరం గురించి జాతీయ మీడియాకు పట్టనే లేదు. శివసేన తిరుగుబాటు ఎమ్మెల్యేల రాకపోకలపై చూపిన శ్రద్ధలో కించిత్ అయినా తమ కళ్ళెదుటే ఉన్న వరద బీభత్సం, ప్రజల అవస్థలపై చూపలేదు. బ్రహ్మపుత్ర సృష్టించిన భయానక విషాదం అసలు చోటు చేసుకోలేదన్నట్టుగా జాతీయ మీడియా వ్యవహరించింది.వాతావరణ సంక్షోభాలకు మనం ఎంత వడివడిగా అలవాటు పడిపోయామో చూస్తుంటే చాలా ఆశ్చర్యం కలుగుతోంది. మానవ జీవితాలలో ప్రమేయమున్న ఘటనలుగా ఆ సంక్షోభ పర్యవసానాలను మనం చూస్తున్నామా? అన్ని విధాల సౌఖ్యదాయకమైన గృహాలలో కూర్చుని వాతావరణ సంబంధిత వార్తలను వింటున్నాం. మానవీయతతో కాకుండా ఉదాసీనతతో ప్రతిస్పందిస్తున్నాం. వాస్తవాలను ఉపేక్షిస్తున్నాం. ఇది సరికాదు. వాతావరణ ఘటనల వైచిత్రిలో సాధారణమైనది ఏమీ లేదు. అంతా అసాధారణమైనదే, సందేహం లేదు. వాతావరణ మార్పునకు మానవులు చెల్లిస్తున్న మూల్యాన్ని గురించి మనం మాట్లాడుకోవల్సిన అవసరముంది. ప్రతి విపత్తుతోనూ, ప్రాకృతిక వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొనే దక్షతను ప్రజలు కోల్పోతున్నారు. విరిగిన జీవితాల నుంచి తేరుకొని కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించడం వారికి అంతకంతకూ కష్టమై పోతోంది. అసంఖ్యాకులకు వలసపోవడం మినహా మరో ప్రత్యామ్నాయం కన్పించడం లేదు. అయితే వలసపోవడం ఎక్కడికి? ఈ ధరిత్రిపై ప్రకృతి ఆగ్రహానికి గురికాని ప్రాంతమేదైనా ఉందా? వాతావరణ వైపరీత్యాల నుంచి తప్పించుకునేందుకు భద్రమైన ప్రదేశాలు ఎక్కడా లేవు. ఇది వర్తమాన మానవ జీవిత వాస్తవం. విపత్తులతో సంభవిస్తున్న నష్టాలను ప్రభుత్వాలు సక్రమంగా పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఈ విషయంలో రెండు సమస్యలు ఉన్నాయి. 'ప్రాకృతిక' విపత్తులు ఎప్పుడూ అదనపు నిధులు సమకూర్చుకునే మార్గంగా ఉంటున్నాయి. అందుకనే 'ప్రతి ఒక్కరూ మంచి కరువును ప్రేమిస్తారు' అనే మాట ప్రాచుర్యం పొందింది. విపత్తులతో వాటిల్లిన నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వాల అంచనాలు అత్యధిక పరిమాణంలో ఉంటున్నాయనే విషయమై దాదాపుగా ఏకాభిప్రాయమున్నది. కచ్చితంగా ఎంత నష్టం సంభవించిందీ ఎవరూ చెప్పలేని పరిస్థితి. విపత్తులు వెంట వెంటనే సంభవించినప్పుడు సంభవించిన మొత్తం నష్టాన్ని అంచనావేయడంలో ఒక ప్రామాణిక పద్ధతి లేకపోవడం మరొక సమస్య. వరదలు, భూ పాతాలు, పంటనష్టాలు ఏకకాలంలో జరిగినప్పుడు మొత్తం నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయడం జరగడం లేదు.విపత్తు నష్టాల లెక్కలు చాలా కీలకమైనవనే వాస్తవాన్ని మనం గుర్తించాలి. ప్రాకృతేతర విపత్తుల, మరింత కచ్చితంగా చెప్పాలంటే మానవ తప్పిదాల మూలంగా సంభవించిన విధ్వంసాలు సృష్టిస్తున్న నష్టాలను ప్రభుత్వాలు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకునేలా చేయాలి. మండ లాలు, జిల్లాలు, రాష్ట్రాల స్థాయిలో అంతిమంగా దేశాల స్థాయిలో విపత్తులతో సంభవిస్తున్న నష్టాల వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడించాల్సిన అవసరముంది. విపత్తులను లెక్కించవలసిన అవసరం ఇంకెంత మాత్రం లేదు. వాటివల్ల సంభవిస్తున్న నష్టాలను మాత్రమే మనం కచ్చితంగా లెక్కలోకి తీసుకోవాలి. ఇది జరిగినప్పుడు మాత్రమే వాస్తవ పరిస్థితి తీవ్రతను యావత్ ప్రజలు గుర్తించేందుకు అవకాశమున్నది. కాలుష్యకారక వాయువుల ఉద్గారాలను తగ్గించగలుగుతాము. వాతావరణ మార్పు వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కోగలుగుతాం. ఈ విషయంలో మనమెంత పురోగతి సాధిస్తున్నామన్నదే మీడియా పతాకశీర్షికలు కావాలి.

# బడాబాబులకోసమే బయోడీజిల్!

ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. ఈ సంభావ్యత, ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని కలిగిస్తోంది.మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం- దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చు. సారహీన నేలలను ఉపయోగించుకోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అయితే అవే నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ఇక్కడ ప్రశ్న జీవ ఇంధనాలను ఉత్పత్తి చేయగలమా, ఉత్పత్తి చేసి తీరాలా అన్నది కాదు. ఏ ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉంటాయో మనం నిర్ధారించుకోవడమే ముఖ్యం.బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసరమవుతుంది. ఒక హెక్టారు భూమిలో చెరకు సాగుకు, గోధుమ సాగు కంటే 20 రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జల వనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశ వ్యాప్తంగా భూగర్భ జలాలు శీఘ్రగతిన తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడుకుంటే భూగర్భ జల మట్టం మరింతగా పడిపోతుంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుంది.మరి జీవ ఇంధనాలను ప్రోత్సహించడమెందుకు? సంపన్నులకు ప్రయోజనకరం కాబట్టే జీవ ఇంధనాల ఉత్పత్తి వైపు విధాన నిర్ణేతలు మొగ్గుచూపుతున్నారు. జీవ ఇంధనాలకు డిమాండ్ ప్రధానంగా సంపన్న వర్గాల వారినుంచే వస్తోందని ప్రపంచ బ్యాంకు అధ్యయనం ఒకటి వెల్లడించింది. జీవ ఇంధనాలను సంపన్నులే ఎక్కువగా వినియోగించుకుంటుండగా ఎండుగడ్డి లాంటి జీవ ద్రవ్యాన్ని సామాన్య ప్రజలు అధికంగా ఉపయోగించుకుంటారు. వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. రాజస్థాన్‌లో నేను నిర్వహించిన ఒక అధ్యయనంలో వాణిజ్య పంటలను సాగు చేసే రైతు కుటుంబాల పిల్లల ఆరోగ్య స్థితిగతులు దిగజారిపోతున్నాయని వెల్లడయింది. కారణవేమిటి? వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలు పాలు, ఇతర పోషకాహార పదార్థాలను సమకూర్చుకోవడానికి తక్కువగా వినియోగిస్తున్నాయి. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది. అయితే ఆ అధికాదాయంలో గణనీయమైన భాగాన్ని పాలు మొదలైన ఆహార పదార్థాలు కాకుండా మోటార్ సైకిళ్లు, టెలివిజన్ సెట్లు మొదలైన వాటి కొనుగోలుకు వినియోగిస్తున్నారు. ఫలితంగా వాణిజ్య పంటల సాగు సామాన్య ప్రజల ఆరోగ్య భద్రతకు దోహదం చేయడం లేదు. చెప్పవచ్చిందేమిటంటే దేశ శ్రేయస్సు దృష్ట్యా కాకుండా సంపన్నుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నారు.

బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలని సూచిస్తున్న వారు బ్రెజిల్ అనుభవాలను తమ వాదనకు మద్దతుగా చూపుతున్నారు. ఆ లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. అయితే మనం ఒక వాస్తవాన్ని విస్మరించకూడదు. మన దేశంలో కంటే బ్రెజిల్‌లో సాగుభూమి, సాగునీరు సమృద్ధంగా ఉన్నాయి. ఆ దేశంలో ప్రతీ 1000 మంది వ్యక్తులకు 32.5 హెక్టార్ల భూమి సాగులో ఉంది. ఇదే మన దేశంలో అయితే ప్రతీ వేయి మందికి కేవలం 1.48 ఎకరాల భూమి మాత్రమే ఉంది. బ్రెజిల్‌లో తలసరిన 29,006 క్యూబిక్ మీటర్ల పునరుద్ధరణీయ జల వనరులు అందుబాటులో ఉన్నాయి. మరి మన దేశంలో ఈ తలసరి సంపద కేవలం 1,152 క్యూబిక్ మీటర్లు మాత్రమే.నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటు బ్రెజిల్‌కు ఉంది. మనకు ఇటువంటి సౌలభ్యం లేదు. బయోడీజిల్ ఉత్పత్తికి సాగు భూములను వినియోగిస్తే ఆహారోత్పత్తి తగ్గిపోవడం అనివార్యం. ఫలితంగా దేశ ప్రజలకు ఆహార భద్రత కొరవడుతుంది. ఇన్నేళ్లుగా వ్యవసాయరంగంలో మనం సాధించిన స్వావలంబన నిరర్థకమై పోతుంది. అన్నిటికంటే ముఖ్యం తిండిగింజలు కదా. జీవ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నవారు మరో వాదన చేస్తున్నారు. చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించుకోవాలని వారు సూచిస్తున్నారు. నిశితంగా చూస్తే ఇది సమంజసమైన వాదన కాదని




స్పష్టమవుతుంది. వరి, గోధుమ పంటలసాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించుకోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజనాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. కనుక జీవ ఇంధనాలను ప్రోత్సాహించాలనే విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయమే అందుకు అనువైనది. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. ఇది జరిగినప్పుడు మాత్రమే మన పర్యావరణంపై అనవసర ఒత్తిళ్లు ఉండవు. మరీ ముఖ్యంగా మన ఆహార భద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లబోదు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దాలి



భీమవరం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) :వ్యవసాయ, నీటిపారుదల, డ్రైనేజీ, తదితరశాఖల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి రైతులకు వ్యవసాయం లాభసాటిగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి సూచించారు. స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహామండలి చైర్మన్, సభ్యులు, వివిధశాఖల అధికారులతో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో కలెక్టరు పి.ప్రశాంతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరద ప్రభావం ఉన్న నరసాపురం, యలమంచిలి, ఆచంట మండలాలలో పంటనష్టం ఎన్యుమరేషన్ జరుగుతుందని పూర్తయిన వెంటనే నష్టం జాబితాలు అయా గ్రామ సచివాలయలాల్లో ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ మూడు మండలాలు కాకుండా అధికవర్షాలు, డ్రైన్లు పొంగటం వలన జరిగిన నష్టాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. సలహా మండలి చైర్మన్, సభ్యులు లేవనెత్తిన పలుఅంశాలను కలెక్టరు నోట్ చేసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిన్నటివరకు ప్రాధమిక అంచనాల ప్రకారం 580 ఎకరాల నర్సరీ, 68 ఎకరాల నాట్లు పొలాలకు నష్టం జరిగినట్లు నివేదికలు వచ్చాయని ఆమె తెలిపారు .ఇంకా ఎన్యుమరేషన్ జరుగుతుందని అన్నిరకాల నష్టం వివరాలను అధికారుల బృందం సర్వే చేస్తున్నారని గురువారం వరకూ హార్టికల్చర్ పంటలు141 హెక్టార్లు, కాయగూరలు131 హెక్టార్లలోను, అరటి 6.80 హెక్టార్లలోను పంటనష్టం జరిగినట్లు నివేదికలు అందాయని ఆమె తెలిపారు. ఎన్యుమరేషన్ పూర్తయిన తరువాత పంట, తదితర వాటి నష్టం వివరాలను డిస్ ప్లే చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. సలహా మండలి సభ్యులు తమ నియోజవర్గ సమస్యలను ఈ సమావేశంలో ప్రస్తావించగా అధికారులు వాటికి వివరణలు, సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, మెంబర్లు కొట్టు కుటుంబరావు, యస్ వడ్డికాసులు, సత్తి వెంకటరెడ్డి, పెనుమత్స ప్రసాదరాజు, వ్యవసాయ, కృషి విజ్ఞానకేంద్రం, వెటనరీ, మత్స్య , సివిల్ సప్లై తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పూర్వపు విద్యార్థులు చేయూత...



కొత్తపేట( ప్రజాపాలన ప్రతినిధి): ప్రార్థించే పెదవులకన్నా, సహాయం చేసే చేతులు మిన్న అనే సేవా దృక్పథంతో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పిలుపు మేరకు కొత్తపేట 1992 సంవత్సరం చెందిన పదవ తరగతి బ్యాచ్ ఒక గ్రూపుగా సుమారు 60 వేల రూపాయలు విలువచేసే కిరణా వస్తువులు, కూరగాయలు టవల్స్, రస్కుల ప్యాకెట్లు కొత్తపేట మండలం వానపల్లి శివారు నారాయణలంక గ్రామస్తులకు సుమారు 100 కుటుంబాలకు పంపిణీ చేశారు ముందుగా బండారు సత్యనారాయణరావు స్వగృహం వద్ద ఆయన చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. సుమారు 40000 రూపాయలు పదవ తరగతి బ్యాచ్ అందజేశారు కొత్తపేట గ్రామానికి చెందిన అణ్యం నాగేశ్వరరావు 5000 రూపాయలు విలువచేసే రస్కుల ప్యాకెట్లను క్లాత్ %ు% రెడీమేడ్ షాపులవారు 120 టవల్స్ అలాగే కొత్తపేటకు చెందిన సుబ్రహ్మణ్య మెడికల్ జగదీష్ గారు వంద టవల్స్ ఇవన్నీ ఒక కిట్టుగా పదవ తరగతి బ్యాచ్ విళ్ళ మారుతి ప్రసాద్, యండూరి పవన్ కుమార్, చిక్కం హనుమంతరావు, సూరి పండు, శ్రీఘాకొల్లపు బాబి, కొత్త చినబాబు, నారాయణ లంక చేరుకుని వరద బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడపాలెం సర్పంచ్ త్సామాబాబు, మాజీ ఉపసర్పంచ్ బండారు ధనరాజు, వానపల్లి గ్రామానికి చెందిన పల్లి కుమారరాజా(ఏసు), ఉపసర్పంచ్ గనిశెట్టి వీరేష్, యస్.సి.సెల్ నాయకులు సిద్దాబత్తుల బహదూర్, మాజీ యం.పి.టి.సి.వాసంశెట్టి సత్యనారాయణ, బండారు కృష్ణ సందీప్, దివ్వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగుపాలెంలో కోన రఘుపతి పర్యటన



పిట్టలవానిపాలెం 22(ప్రజాపాలన):మండల పరిధిలోని సంగుపాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొంటారని మండల ఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్ షేక్ బాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున ఈ కార్యక్రమానికి వైసీపీ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తప్పక హాజరుకావాలని అయన కోరారు.

## శాకంబరిదేవిగా కనకదుర్గ అమ్మవారు



నరసాపురం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని రాయపేటలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు శుక్రవారం సందర్భంగా భక్తులకు శాకంబరీదేవి దర్శనమిచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా ఆలయ ధర్మకర్త విన్నా మల్లికార్జునరావు, నాగ కళ్యాణి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కాయగూరలు, పండ్లతో శాకంబరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసంలో శాకంబరీ దేవిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల అమ్మవారు భక్తులకు కొంగుబంగారమై ప్రజలు ఆయురారోగ్యాలతో తులతూగుతారని భక్తుల విశ్వాసం. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు.

# సోనియాగాంధీ రాహుల్‌గాంధీపై అక్రమ ఈడి దర్యాప్తును నిరసిస్తూ నిరసన




నరసరావుపేట.జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి): సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై అక్రమ ఈ డి దర్యాప్తును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఏఐసీసీ మరియు పిసిసి వారు ఇచ్చిన పిలుపు మేరకు నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండరు సుధాకర్ అధ్వర్యంలో బిజెపి ప్రభుత్వ పెద్దలు అయిన మోడీ అమిత్షా లు సోనియా గాంధీ మీద మరియు రాహుల్ గాంధీ మీద అక్రమంగా %జుణ% దర్యాప్తు సంస్థ ద్వారా కేసులు పెట్టించి వేదింపులకు పాల్పడుతున్న విధానానికి నిరసనగా శుక్రవారం శాంతియుత నిరసన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా అలెగ్జాండర్,రాదా మాట్లాడుతూ 1939 లో కాంగ్రెస్ పార్టీ కొరకు ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రిక జవహర్ లాల్ నెహ్రూ ద్వారా స్థాపించబడినది,ఆ పత్రికలో నిధులు అవక తవకలు జరిగినవి అని దర్యాప్తు పేరిట సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ని వేదింపులకు గురిచేయడం అన్యాయం అక్రమం అని ,రాహుల్ గాంధీ ఎప్పుడైతే కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్ర ప్రకటన చేయగా దానికి భయపడి బీజేపీ ప్రభుత్వం కేసుల పేరిట వేధింపు లకు గురి చేసి వారిని అవినీతి పరులగా చిత్రీక రించాలనే ప్రయత్నం హేయమైన చర్య గా బావించడమైనదని అన్నారు.బీజేపీ ప్రభుత్వం ముందు ముందు ప్రతి కుటుంబ సభ్యుల మధ్య లెక్కలు చెప్పాలని వేదించే అవకాశం వుంది అని కాబట్టి ఈ విషయం లో కాంగ్రెస్ పార్టీ ఎంత దూరమైన పోరాటము చేసి ప్రజా సౌమ్యన్ని ,లౌకిక వాదాన్ని రక్షిస్తుందని ఇందుమూలముగా హెచ్చరిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఇంఛార్జి రాధాకృష్ణ ,సీనియర్ నాయకులు ఉప్పుటూరి అనిల్ ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్.ఎం. బాషా,సీదా కృష్ణ ,యూత్ నాయకులు నాగేంద్ర,రొంపిచర్ల అధ్యక్షులు స్వర్ణ శ్రీను,గురజాల అసెంబ్లీ నాయకులు అబ్బాన్, కాజవలి,జిలానీ,ప్రవీణ్,కొండలు,రమేష్, బిలాల్ మస్తాన్ వలీ,మొదలగు వారు పాల్గొని నారు.

# వ్యాక్సినేషన్ ద్వారానే కరోనాను తరిమికొట్టగలం

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



నరసరావుపేట.జూలై 22.(ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని 6,7వార్డులో గల గిరి స్కూల్,వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లో కోవిడ్ బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , డీఎంహెచ్వో శోభా రాణి , మున్సిపల్ కమిషనర రవీంద్ర తో కలిసి ప్రారంభించారు. బూస్టర్ డోస్ లో భాగంగా కోవాగ్జిన్, కోవిషీల్డ్ డోసులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రోజు రోజుకు కొవిడ్ తన రూపాన్ని మార్చుకుంటున్న తరుణంలో బూస్టర్ డోసులు తీసుకోవడం వల్ల మహమ్మారి భారి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. తాను కూడా రెండ్రోజుల క్రితం బూస్టర్ డోస్ తీసుకున్నట్లు వివరించారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా వ్యాక్సిన్ తీసుకోవాలని అన్నారు. వ్యాక్సిన్, మాస్క్, శానిటైజర్ వినియోగం ద్వారా మాత్రమే కరోనాను తరిమికొట్టగలమని వివరించారు. నాడు కరోనా వేవ్ తీవ్రంగాలి లిఉ న్నప్పుడు వ్యాక్సిన్ అందుబాటులోకి రాక చాలా మంది తమ ప్రాణాలను కొల్పోయారని విచారం వ్యక్తం చేశారు కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు,వార్డు ఇన్చార్జీలు, తదితరులు పాల్గొన్నారు 6,7,8 వార్డుల్లో పర్యటించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో శివారు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ గారితో కలిసి వార్డులలోని కాలువలు, కల్వర్టులు, డ్రైన్లు పరిశీలించారు. చెత్తా, చెదారంతో కాలువలు, డ్రైన్లు బ్లాక్ అయిపోయిన చోట్ల వెంటనే జేసీబీలతో తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, భారీ చెట్లు నెలకొరికే అవకాశం ఉన్న వాటిని ముందుగా తొలగించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# చంద్రబాబు పర్యటనకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



నరసాపురం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) : వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి బాధితులను పరామర్శించేందుకు పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తున్న తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవరోజు శుక్రవారం పాలకొల్లు నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భంగా చంద్రబాబు నాయుడును కలిసి ఆయనకు సంఘీభావం తెలిపేందుకు శుక్రవారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు రెండువందల కార్లలో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయం వద్ద నుంచి ఈ వాహన ర్యాలీని తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, సంధి నరసింహారావు, జోగి పండు, పాల రాంబాబు, సంకు భాస్కర నాయుడు, భోగిరెడ్డి ముత్యం, బర్రె మురళి, నక్కా ఆనంద్, పెంద్ర శ్రీనివాస్, తాడివాడ రమేష్ బాబు, తిరుమాని హేమంత్ వర్మ, మహిళా నేతలు కొలచన శ్రీపద్మ, తిరుమాని శశిదేవి, బోరా చిన్నాయమ్మ, పెమ్మాడి శశి, నరసాపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మొగల్తూరు మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన ప్రత్యేక అధికారి



నరసాపురం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని మిషన్ హైస్కూలులో ఏర్పాటుచేసిన వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని, స్థానిక లాకుపేటలో నీట మునిగిన ప్రాంతాన్ని, పొన్నపల్లిలోని ఏటిగట్టు తదితర వరద ప్రభావిత ప్రాంతాలను వరద ఉపశమన, పునరావాస కమిషనర్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో భోజనం, మంచినీరు సక్రమంగా అందిస్తున్నారా లేదా, వసతులు సక్రమంగా ఉన్నాయా అని బాధిత ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. లాకుపేటలోని నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. వరదనీరు ఏప్రాంతంనుంచి ఇక్కడికి చేరుతుందని ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న లాకు పేట ప్రజలకు భోజనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. పొన్నపల్లిలోని ఏటిగట్టు ప్రాంతాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో ఏటిగట్టు తాత్కాలిక మరమ్మత్తులపై ప్రణాళిక సిద్ధంచేయాలని తాత్కాలిక మరమ్మత్తులకు చేపట్టవలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ వెంట జాయింటు కలెక్టర్ జె వి మురళి, సబ్ కలెక్టరు సి. విష్ణుచరణ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలు కొనసాగుతాయి



నరసాపురం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) :పునరావాస కేంద్రాలు యధావిధిగా కొనసాగుతాయని అధికారులు పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు యధావిధిగా సహాయకచర్యలు కొనసాగించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని వరద ఉపశమన, పునరావాస కమిషనర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన వరద పునరావాస కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లాలో వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరాయంగా అన్ని గ్రామాలలో పునరావాస క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని బాధితులకు మంచి ఆహారం, మంచినీళ్లు అందించడంతోపాటు పునరావాసకేంద్రాల్లో అన్ని వసతులు సమకూర్చడం జరిగిందని తెలిపారు. వివిధ గ్రామాలలో మంచినీటి స్కీములు పునరుద్ధరణ చేపట్టాలని వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్లు త్వరితగతిన పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులకు పశుగ్రాసం కొరత లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వివిధ పంటలకు సంబంధించిన నష్టాల వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలని అన్నారు. మెడికల్ క్యాంపుల్లో అన్నిరకాల మందులు ఉంచాలని ఆయన ఆదేశించారు. అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని ఆదేశించారు. వరదముంపు కారణంగా బురద పెరిగిపోయిందని దీనిని తొలగించేందుకు జెసిబిలు, ప్రోక్లైన్లను వినియోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు వరదముంపు ప్రాంతాల్లో ఎంత పంట నష్టం జరిగిందో వాటి వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె వి మురళి, సబ్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ , వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో రహదారుల నిర్మాణానికి రూ.95.13 కోట్లు కేటాయింపు

**నగర మేయర్ తో కలిసి నాడు-నేడు ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సెంట్రల్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. సత్యనారాయణ పురంలోని సర్కిల్ - 2 కార్యాలయం లో రహదారుల నిర్మాణాలకు సంబంధించి నాడు-నేడు ఫోటో ఎగ్జిబిషన్ ను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నగర ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడంలో భాగంగా ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రహదారుల నిర్వహణను పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిని ఇబ్బందికరంగా తయారయ్యాయన్నారు. పైగా రోడ్లు వేస్తామంటూ బ్యాంకుల నుంచి చంద్రబాబు రూ.3,800 కోట్లు అప్పు తీసుకు వచ్చి రోడ్లు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. తెలుగుదేశం చేసిన తప్పిదాలకు ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో.. రోడ్ల అభివృద్ధి, మరమ్మతుల బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లను బాగుచేయడం కోసం దాదాపు రూ. 2,500 కోట్లు జగనన్న ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వెల్లడించారు. పూర్తి చేసిన పనులకు రూ.800 కోట్ల మేర బిల్లులను ఇప్పటికే కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగిందన్నారు. అలాగే వర్షాల కారణంగా అక్కడక్కడ దెబ్బతింటున్న రోడ్లను సైతం వెనువెంటనే పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూలి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నగరంలో రోడ్ల పునరుద్ధరణ పనులు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లకు, వైసీపీ ప్రభుత్వంలో ఆధునీకీకరించిన రోడ్లకు మధ్య వ్యత్యాసం ఫొటో ఎగ్జిబిషన్ లో కళ్లకు కట్టేలా చూపడం జరిగిందన్నారు. రహదారుల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవలంభించే విధానం యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. లిడిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూలి ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రహదారుల వ్యవస్థను జగనన్న ప్రభుత్వం తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు శర్వాణీ మూర్తి, కొండాయిగుంట మల్లీశ్వరి బలరాం, కుక్కల అనిత రమేష్, ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, ఇసరపు దేవి రాజారమేష్, జానారెడ్డి, నాయకులు బంకా భాస్కర్, దోనేపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కొత్త చరిత్ర: మంత్రి జోగి రమేష్



పెడన/మచిలీపట్నం : 22 జులై ప్రజాపాలన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొత్త చరిత్ర సృష్టించిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గంలో పెడన టౌన్ పరిధిలో 1 వ వార్డు, 23 వ వార్డులో శుక్రవారం ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలో మంత్రి జోగి రమేష్ విస్తృతంగా ప్రతి ఇంటికి వెళ్లారు. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు నేరుగా ఆయన వద్ద నుంచి వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మీకు మా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని దీవిస్తున్నారు. తొలుత పెడన కొత్తపేట ( 1 వ వార్డు ) లో మెట్ల జ్ఞాన కోటేశ్వరి, దావు ధనలక్ష్మి, నున్నా వీర కోట లక్ష్మి, నున్నా శ్యామలమ్మ, రాసాబత్తిన ఆదినారాయణ, పిచ్చుక వీర రాఘవమ్మ, కొసనం నాగేంద్రం, శ్రీకాకుళపు భాస్కరరావు, ఆరెపల్లి గంగా భవాని, సింగనపూడి మహిమ కుమారి, మానికొండ వీర రాఘవమ్మ, వీరవరపు కుమారి, దోరా జీవన, దావు భూలక్ష్మి తదితరుల ప్రతి ఇంటికి మంత్రి జోగి రమేష్ వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు మీకు అందుతున్నాయా అని పలువురు లబ్ధిదారులను పేరు పేరున పలకరిస్తూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అందరికీ సంక్షేమంలో భాగంగా.. తాజాగా మరో 3 లక్షల పది వేల కుటుంబాలకు మేలు కలిగేలా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. కొత్త లబ్ధిదారుల కోసం రూ. 137 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 7,051 బియ్యం కార్డులు, 3,035 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేశారన్నారు. అర్హత ఉన్న ఉన్న ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఆగకూడదన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అవినీతికి తావులేకుండా కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ సంకల్పమని మరోసారి మంత్రి స్పష్టం చేశారు ఏయే పథకాలతో ఎవరెవరు ఎంత లబ్ధి పొందారో వివరిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వతహాగా రాసిన లేఖను, నవరత్నాల బుక్‌లెట్‌ను అందించారు. ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ సహాయాన్ని తెలియ చేస్తూ, ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగారు. ఆయన సందర్శిస్తున్న ప్రతీ గడపలో ప్రజలను పేరు పెట్టీ మరీ పలకరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న మన అందరి పాలనకు మద్దతుగా ఫోన్ నంబర్ 8296082960 కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో పెడన మునిసిపల్ ఛైర్మెన్ బళ్ళా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి, 1 వ వార్డు కౌన్సిలర్ బళ్లా పద్మావతి సూర్య చంద్రరావు, 3 వ వార్డు కౌన్సిలర్ బళ్ళా గంగయ్య, పెడన మునిసిపల్ కమీషనర్ ఎం. అంజయ్య, పెడన మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, హౌసింగ్ డి ఈ ఏ శ్రీనివాసరావు , హ్యాండ్లూమ్, టెక్స్టైల్ డెవలప్మెంట్ అధికారి కె. సూరిబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి ఏసుబాబు , ఇంచార్జ్ మండల విద్యాశాఖాధికారి కె. ఎస్. వి. ప్రసాద్, మునిసిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ గడదేశీ మోహన్ కుమార్, వైస్సార్ సీపీ పెడన పట్టణ అధ్యక్షులు బందారు మల్లిఖార్జునరావు, ఆహార సలహా కమిటీ ఛైర్మెన్ హనీఫ్ ఖాన్, స్థానిక ప్రజా ప్రతినిధులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యం: సర్పంచ్ శీలం రంగారావు



గన్నవరం,ప్రజపాలన ప్రతినిధి జులై 22::గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సర్పంచ్ శీలం రంగారావు అన్నారు. శుక్రవారం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా నిడమానూరు గ్రామంలో అయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ స్వచ్ఛమైన వాతావరణంలో జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అడుగులు ముందుకు వేస్తోంది అని అన్నారు. పల్లెల్లో సంపూర్ణ పరిశుభ్రతే లక్ష్యంగా భారీ ప్రణాళికతో ముందుకు సాగుతుంది అన్నారు. అనంతరం ఆయన రోడ్ల మరమ్మత్తులు మరియు మురుగునీరు పారుదలకు తూములు ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు కోటయ్య,విజయా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లే రోడ్లు చెత్త చెదారాలతో దర్శనం తూతూమంత్రంగానే హెచ్చరిక బోర్డులు పంచాయతీ అధికారి నిర్లక్ష్యం



గోకవరం జులై 22 ప్రజా పాలన ప్రతినిధి :గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలోని ఎస్సీపేటలో ప్రధాన రహదారి చెత్త చెదారాలతో దర్శనమిస్తున్నాయి పంచాయతీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణం. అని అంటున్నారు అధికారులకు సమాచారం అందిన కొన్ని ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు పెట్టి ఈ ప్రదేశాలో చెత్త వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం మాటలకే పరిమితమయ్యాయి.. హెచ్చరిక బోర్డు పెట్టిన ప్రదేశం లోనే చెత్త ఎక్కువగా వేయడంతో గ్రామస్తులు అధికారులనువిమర్శిస్తున్నారు.. మరి చట్టపరమైన చర్యలు చేపడితే చెత్త వేయడానికి ఎవరు వస్తారని ప్రజలు అంటున్నారు.. ఉన్నతాధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పదేపదే చర్యలు తీసుకోండి అని ఆదేశాలు ఇస్తున్న గ్రామాల్లో అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు మీ నిర్లక్ష్యాన్ని ఆదర్శంగా తీసుకుంటూ కొంతమంది ప్రభుత్వ ఆదేశాలను సైతం పట్టించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది అని అంటున్నారు.. గ్రామంలో ప్రధాన రహదారిపై అసౌకర్యంగా ఉన్న డ్రైనేజీల్లో చెత్త చెదారం వెళ్లి చేరడంతో ఆ చెత్త చెదారం రోడ్లపైకి వచ్చేస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని నేపథ్యంలో సీజన్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అని అంటున్నారు అదేవిధంగా పాఠశాలకు వెళ్లే మార్గంలో ప్రధాన ద్వారం సమీపంలో డ్రైనేజీలో చెత్తాచెదారాలతో దుర్వాసన రావడంతో విద్యార్థులకు అంటువాది ప్రభలే ప్రమాదం ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారుగ్రామంలో డ్రైనేజీ సమస్యను అటు చెత్తాచెదారం విషయాలపై ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామంలో ఎటువంటి అంటూ వ్యాధులు తగు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు ముక్తకండంతో కోరుతున్నారు...

## జిల్లా పోలీసు అధికారులకు నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**సమగ్రమైన దర్యాప్తు తో కేసులు పరిష్కరించాలి**





మచిలీపట్నం టౌన్: 22 జులై ప్రజాపాలన :అపరిష్కృతంగా ఉన్న కేసులలో సమగ్రమైన దర్యాప్తు పూర్తి చేసి, మహిళా సంబంధిత నేరాల్లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశిత సమయంలోపల బాధితులకు న్యాయమందించేలా ప్రతి ఒక్క పోలీసు అధికారి కృషి చేయాలని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ జాషువా అన్నారు. నేర సమీక్షా సమావేశానికి జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ వెంకట రామాంజనేయులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ అస్మా ఫర్హీన్ , నాలుగు సబ్ డివిజన్ల డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎస్పీ పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు కీలక సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని, స్థానిక ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకుంటూ, స్నేహపూర్వక పోలీసింగ్ ను అందిస్తూ నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి. గొడవలు, అల్లర్లు సృష్టించే గ్రూపులపై నిరంతర నిఘాను ఏర్పాటు చేస్తూ, వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. తద్వారా శాంతిభద్రతలను పరిరక్షించుకోవలి ప్రధాన కుడళ్ళు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో విసిబుల్ పోలీసింగ్ ను పెంచి అసాంఘిక శక్తుల ఆగడాల నిర్మూలనకు కృషి చేయాలి మహిళలపై నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో గస్తీ నిర్వహించి, ప్రేత్యేక నిఘా ఏర్పాటు చేయాలి విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణ రాహిత్యం, అవినీతి ఆరోపణలు వస్తే, పూర్తిస్థాయి విచారణ చేసి, నిజనిర్ధారణ అయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

## విద్యార్థులందరికీ పుస్తకాలు అందుబాటులో ఉండాలి: ఉప్పల హారిక



మచిలీపట్నం కలెక్టరేట్ : 22 జులై ప్రజాపాలన :జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు శుక్రవారం జిల్లా పరిషత్ లో నిర్వహించారు. తొలుత గ్రామీణాభివృద్ధి అంశంపై 2వ స్థాయి సంఘ సమావేశం జడ్పి చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ డిఎ, గృహనిర్మాణం, డ్వామా, చేనేత జౌళి, పరిశ్రమలు శాఖలకు సంబంధించి ఉమ్మడి జిల్లాల ప్రగతి నివేదికలపై రూరల్ డెవలప్మెంట్ ,ఎడ్యుకేషన్ ,అగ్రికల్చర్ ,ఉమెన్ వెల్ఫేర్ ,సోషల్ వెల్ఫేర్ ,ప్లానింగ్ అండ్ ఫైనాన్స్ గ్రామీణ అభివృద్ధి పై చర్చించారు కృష్ణా జిల్లాలో 2,25,009 మందికి వైయస్ఆర్ పింఛను కానుక క్రింద ప్రతి నెల 57.03 కోట్ల రూ.లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల కొత్తగా 15 వేల వరకు పించన్లు మంజూరు అయ్యాయని వీరికి ఆగస్టు నుండి పింఛను అందజేస్తారన్నారు. కరెంటు బిల్లులు ఎక్కువ రావడం, ఐటి కడుతున్నారని వంటి వివిధ కారణాలతో నిలిచిన పింఛన్లు సమస్యలు పరిష్కరించి మంజూరు చేయాలన్నారు. కృష్ణాజిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 46.42 లక్షల పని దినాలు కల్పించి రూ. 108.70 కోట్ల రూ.లు వేతనాల రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలో 3.14 లక్షల జాబ్ కార్డుదారులు ఉండగా వీరిలో 1.65 లక్షలజాబ్ కార్డుదారులు యాక్టీవ్ ఉన్నట్లు తెలిపారు. వైయస్ఆర్ జలకళ పథకం క్రింద 202223 సం.లో జిల్లాలో 192 బోర్లు త్రవ్వడం జరిగిందన్నారు.రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు ఇవ్వలేదని,సకాలంలో సాగునీటి కాలువలు తవ్వలేదని గుడివాడ రూరల్ జడ్పీటిసి , గోళ్ల రామకృష్ణ, పామరు జడ్పీటిసి కునపరెడ్డి స్వరూప రాణి ధ్వజమెత్తారు జూలై 31 లోగా ఈ క్రాప్ నమోదు చేయడం కష్టమని జడ్పీటిసి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు 10 తరగతి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సంవత్సరం రిజల్ట్ చాలా తక్కువగా ఉన్నాయని నెక్స్ట్ ఇయర్ మెరుగుపడే విధంగా కృషి చేయాలని ఉప్పల హారిక అన్నారు విద్యార్థులు అందరికీ పుస్తకాలు అందుబాటులో లేవు అని ,ప్రతి విద్యార్థికి పుస్తకాలు అందుబాటులో ఉండాలి అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలు హైవే రోడ్ పక్కన ఉండకుండా విద్యార్థులు తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని డిఈఓ ని కోరారు

## ద్రౌపది ముర్ము విజయం సాధించడంతో సంబరాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 22: గుడివాడలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. గురువారం రాత్రి వెల్లడైన భారత రాష్ట్రపతి ఎన్నికల ఫలితాల్లో బిజెపి అభ్యర్థిని ద్రౌపది ముర్ము ఘనవిజయం సాధించడంతో గుడివాడ బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని నెహ్రూ సెంటర్లో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవినీ ఆదివాసి గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్ము అధిరోహించడం గొప్ప విషయమని బిజెపి నాయకులు గుత్తికొండ రాజబాబు అన్నారు. సమానత్వమే లక్ష్యంగా భారతదేశంలో బిజెపి ప్రభుత్వ జనరంజక పాలన చేస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు అంగడాల సతీష్, జిల్లా నాయకులు సురే లక్ష్మీనారాయణ గాంధీ, వలపర్ల వెంకటేశ్వరరావు కే కే డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా8వ వార్డులో ఎమ్మెల్యే జగన్ మోహన్‌రావు జన్మదిన వేడుకలు



నందిగామ జులై 22 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు జన్మదిన వేడు కలు 8వవార్డులో ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దిన వేడుకలు గుడివాడ సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ వే డుకల్లో పిల్లి. జయరాజు శంకర్ రెడ్డి డివై దాసు తదిత రులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అడుగడుగునా అంబేద్కర్‌కి అవమానాలే

**పివి రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గోగులమూడి రాజు**



పెనమలూరు, ప్రజా పాలన ప్రతినిధి : : శుక్రవారం నాడు పివి రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు స్థానిక సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అడుగడుగునా అవమానిస్తున్నారని ఒక ప్రక్క అంబేద్కర్ గారిని అవమానిస్తూ మరో ప్రక్క రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా రాజ్యాంగం గురించి జోగి రమేష్ లాంటి వ్యక్తులు తక్కువ చేసి మాట్లాడటం శోచనీయమని అన్నారు. ఈ మధ్యకాలంలో విద్యార్థులకు విద్య నేర్పుతూ విజ్ఞానాన్ని పెంచాల్సిన ఒక టీచర్ నరసింహారావు భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామంలో విద్యార్థుల చేత అంబేద్కర్ గారి చిత్రపటానికి నిప్పంటించటం ప్రశ్నించిన నాయకులపై సంబంధిత పోలీసులు అక్రమ కేసులు బనాయించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పాటు అరాచకంగా వ్యవహరించడం దారుణమని ఇలా చూస్తే రాష్ట్రంలో ఏర్పడిన నూతన జిల్లాలకు రాజకీయ నాయకులు మరియు దేవుళ్ళ పేర్లు పెడుతూ మొదటి నుండి కోనసీమ ప్రాంతానికి అంబేద్కర్ గారి పేరు పెట్టాలని స్థానికులతో పాటు రాష్ట్ర వ్యాప్త దళిత ప్రజా సంఘాలు కోరితే మొదట ఆ యొక్క పేరు పెట్టకుండా ప్రభుత్వం వివక్షత చూపించిందని తదుపరి అంబేద్కర్ గారి పేరు మాత్రమే కాకుండా అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పెట్టి ఆ యొక్క ప్రాంత ప్రజలను రెచ్చగొట్టడం విద్వేషాలకు ప్రభుత్వమే తావిచ్చింది ఈ విధంగా అడుగడుగునా అంబేద్కర్ గారిని అవమానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బహిరంగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి త్వరితగతిన విజయవాడలో మీరన్నట్లు 125 అడుగుల అంబేద్కర్ గారి విగ్రహాన్ని నెలకొల్పి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసిన దళిత గిరిజన పథకాలు తిరిగి పునః ప్రారంభించాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గోగులమూడి రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం కృష్ణ జిల్లా అధ్యక్షులు పాతూరి చంద్రశేఖర్. మరియు మాల మహానాడు నాయకులు మొవ్వ సుబ్రహ్మణ్యం. కోమవరపు ప్రసాద్. దర్శి శ్రీనివాస్ గాంధీ. గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు సరిహద్దు అంతోని. పెనమలూరు నియోజకవర్గం అధ్యక్షుడు పైయర్థ రామకృష్ణ. పోనుకుమాటి ఉదయ్ భాస్కర్ మార్మ్మాడి రాంబాబు పాల్గొన్నారు.

## 44వ ఇంటర్నేషనల్ చెస్ ఒలంపియాడ్ కు గుడివాడ పట్టణానికి చెందిన గ్రాండ్ మాస్టర్ బొడ్డ ప్రత్యూష



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై 22: ఎంపికయ్యారు. ఈనెల 28వ తేదీ నుండి జరిగే ఒలంపియాడ్ పోటీల్లో ప్రత్యూష పాల్గొననున్నారు. గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు వంగలపూడి కనక బాబు కోడలైన గ్రాండ్ మాస్టర్ ప్రత్యూష 44వ చెస్ ఒలంపియాడ్ పోటీల్లో భారత దేశ బృందం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈనెల 28వ తేదీ నుండి ఆగస్టు 10వ తేదీ వరకు చెన్నైలో జరిగే ఒలంపియాడ్ పోటీల్లో భారత జట్టు సి బృందం తరఫున ప్రత్యూష పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రత్యూష మీడియాతో మాట్లాడారు. ప్రతిష్టాత్మక పోటీలు తొలిసారి భారతదేశంలో జరుగుతున్నాయని, దేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మంది గ్రాండ్ మాస్టర్ల లో తాను ఎంపిక కావడం సంతోషకరమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. 165 దేశాలకు చెందిన 15వందల మంది గ్రాండ్ మాస్టర్లు పాల్గొనే ఒలంపియాడ్ పోటీల్లో భారత బృందం బంగారు పతకం సాధించేందుకు కృషి చేస్తామని ప్రత్యూష అన్నారు. భగవంతుని ఆశీస్సులు, కుటుంబ సభ్యుల సహకారంతో ఒలంపియాడ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శిస్తానని ప్రత్యూష ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుని బిడ్డకు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు..



పల్నాడు జిల్లా.జూలై 22.(ప్రజాపాలన ప్రతినిధి) స్వాతంత్ర్య సమర యోధుడు,భారత దేశ జాతీయ జండా త్రివర్ణ పతాకం రూపశిల్పి స్వర్గీయ పింగళి.వెంకయ్య కుమార్తె గౌరవనీయులు. శ్రీమతి ఘంటసాల.సీతామహాలక్ష్మీ పార్ధీవ దేహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి, ఘన నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . మాచర్లలోని వారి స్వగృహానికి చేరుకుని ప్రముఖులతో పాటు నివాళులు అర్పించి, స్మశానవాటికలో పార్ధీవ దేహానికి పోలీస్ లాంఛనాలతో గౌరవ వందనం సమర్పించినారు. ఈ సందర్భంగా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవనీయులైన శ్రీమతి సీతామహాలక్ష్మీ మరణవార్త ఎంతో విషాదకరం అని అన్నారు. భారతావనికి మువ్వన్నెల జెండాను రూపొందించుటలో తన తండ్రి చేసిన కృషికి సీతామహాలక్ష్మీ సజీవ సాక్ష్యం. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో తన తండ్రి మరియు ఇతర మహానుభావులు దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన కృషిని కళ్లారా చూసి,నాటి స్మృతులను కొడుకు నరసింహం సహాయంతో నేటి తరానికి పుస్తక రూపంలో తీసుకురావడంలో విశేష కృషి చేశారు. వందేళ్ల జెండా పండుగ సందర్భంగా గతేడాది 2021 మార్చి 12న సీఎం జగన్ మాచర్లలోని ఆమె స్వగృహానికి విచ్చేసి,సీతామహాలక్ష్మీ ని సన్మానించినారు.అప్పటికి ఆమె వయస్సు 100 సంవత్సరాలు.అయిన ఎంతో హుషారుగా కన్పించారు. నిన్న రాత్రి సమయంలో అనారోగ్యకారణలతో తన కొడుకు నరసింహం స్వగృహంలో సీతామహాలక్ష్మీ తుదిశ్వాస విడిచారు.చాలా విషాదకరమైన విషయం అని అన్నారు. శ్రీమతి సీతామహాలక్ష్మీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నాను అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తోపాటు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఐఏఎస్.లతోటి ,మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి.రామకృష్ణ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు**



గోకవరం జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడమే గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కృష్ణపాలెం పరిధిలో గల కొత్తూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వమే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తూరు గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మరియు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తూరు గ్రామంలో వీధి వీధికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను సత్కరమై పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణని పాలెం గ్రామ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు దాసరి చినబాబు, సుంకర రమణ, వరసాల ప్రసాద్, ఇజ్జిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎరువుల కొరత లేదు



ఢిల్లీ.జూలై 22.(ప్రజాపాలన ప్రతినిధి):దేశంలో ఎరువుల కొరత లేదని, కొనసాగుతున్న ఖరీఫ్ 2022 సీజన్‌లో ఎరువుల లభ్యత సౌకర్యంగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది. రైతులకు అందిస్తున్న యూరియా, ఎరువుల వివరాలపై నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అడిగిన ప్రశ్నకు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి బదులిచ్చారు. దేశవ్యాప్తంగా దాదాపు 177 కంపెనీలు రైతులకు సబ్సిడీపై ఎరువులు అందజేస్తున్నాయని వివరణ ఇచ్చారు. ఎరువుల వినియోగం 2019-20లో 105 లక్షల మెట్రిక్ టన్నులు నుండి 2020-21లో 126లక్షల మెట్రిక్ టన్నులకి దాదాపు 20% పెరిగితే.. 2021-22లో అది 4% స్వల్పంగా తగ్గి 121లక్షల మెట్రిక్ టన్నులు కి పడిపోయిందని వివరించారు. ఏమ్ఆర్పీ కి రైతులకు యూరియా అందించబడుతుందని.. 45 కిలోల యూరియా బ్యాగ్ రూ. 242లకు అందిస్తున్నారని తెలిపారు. అలాగే యూరియా యూనిట్ల ద్వారా.. వ్యవసాయ ప్రాంతాల వద్ద డెలివరీ చేయబడిన యూరియా మరియు నికర మార్కెట్ రియలైజేషన్ మధ్య వ్యత్యాసాన్ని ప్రభుత్వం యూరియా తయారీదారులకి, దిగుమతిదారునికి సబ్సిడీగా అందజేస్తోందని వివరణ ఇచ్చారు.

## జిల్లాను పారిశ్రామికంగా అగ్రస్థానంలో నిలపాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ : 22 జులై ప్రజాపాలన: సూక్ష్మ, చిన్న పరిశ్రమలను అభివృద్ధి పరచి జిల్లాను పారిశ్రామికంగా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ని స్పందన సమావేశపు మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సభ్యులతో జిల్లాలోని సూక్ష్మ, చిన్న పరిశ్రమల అభివృద్ధి అంశంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కలంకారీ, రోల్డుగోల్డ్, మామిడి, ఆక్వా ఉత్పత్తులువంటి ఇతర పరిశ్రమలు ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి పరచి ఎగుమతులను ప్రోత్సహించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. కొత్తగా పరిశ్రమలను స్థాపించాలనే ఉద్దేశ్యంతో కమిటీ దృష్టికి వచ్చినఅర్జీలను పరిశీలించి అర్హులైన వాటిని సింగిల్ విండో సిస్టం ద్వారా తక్షణమే అప్రూవల్ చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు విద్యుత్, నీటి వసతి, కాలుష్యం, ఇతర మౌలిక వసతులపై వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం పై అవగాహనాకార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో అర్జీలు వచ్చేలా చూడాలన్నారు. పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని, జిల్లా స్థాయిలో మెగా లోన్ మేళా నిర్వహించి రుణాల మంజూరుకు అవసరమైనచర్యలు చేపట్టాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయిరామ్ ను ఆదేశించారు. పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే ఔత్సాహికులకు సాంకేతిక, నైపుణ్యాలను మెరుగు పరచేలా వారికి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు0చేయాలన్నారు. ఆక్వా ఉత్పత్తులకు సంబంధించి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసి వాటి ఎగుమతులకుఅవసరమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఎక్స్పోర్ట్ హబ్ ఏర్పాటుకు కమిటీయాక్షన్ ప్లాన్ను రూపొందించి జిల్లా నుంచి ఎక్కువ మొత్తంలో ఉత్పత్తులను ఎగుమతి చేయుడానికి తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను, సహకారాన్ని పారిశ్రామిక ఔత్సాహికులుఉపయోగించుకొని ఆర్థికంగా వృద్ధిలోకి రావాలని, తద్వారా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావ్, కమిటీ సభ్యులు సాయిరామ్, పి.వెంకయ్య, రాజు, ఇ.ప్రసాద్, ఎం.సాంబశివరావు, టి.శ్రీనివాసరావు, బాలాజీ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతోపాటు కొండలను కూడా జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: చెట్లను నరికితే తిరిగి పెంచగలం.. అదే కొండలను కోల్పోతే పెంచలేం.. చెట్లతోపాటు కొండలను కూడా జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి" ఇటీవల హైకోర్టు చేసిన వ్యాఖ్యలివి. సారవంతమైన, సిరులు పండించే భూమి, ఏడాదికి మూడు పంటలు కూడా పండగల సామర్థ్యం ఉన్న భూములవి. ఏ ప్రాంతంలోనైనా పంట నష్టం వాటిల్లినా ఇక్కడ పరిసర ప్రాంతాల్లో ఉన్న సేద్యపు భూమి మాత్రం రైతుల పాలిట వరంగా చెప్పుకుంటారు. భూమిని నమ్ముకొని సాగుచేసుకునే ఏ రైతు కూడా ఇక్కడ సాగు భూమిని వదులుకునేందుకు ఇష్టపడరు.. వదులుకోరు. అలాంటి సిరులు పండించే భూమిని కాదనుకొని రైతులు ప్రభుత్వానికి తిరిగి వెనక్కి ఎందుకు ఇచ్చేరనేది ఇప్పుడు అందరిలో తీరని ప్రశ్నగా మిగిలింది. గతంలో వ్యవసాయం చేసుకునేందుకు పంట పొలాలు లేవని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకొని, భూములు పొంది సేద్యం చేసుకొని, లాభాలు ఆర్జించిన రైతులు, ఇప్పుడు అదే భూమిని వదులుకునేందుకు సిద్ధపడి, తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేసారు అని అధికారులు చెప్తున్నారు. మండలంలోని బీరవల్లిపాయ గ్రామ పరిధిలో సర్వే నెం. 513, 514 లోని రైతులు మాకు ఈ భూములు వద్దని ప్రభుత్వానికి ఇచ్చింది ఎప్పుడు, రైతుల వద్ద నుండి ప్రభుత్వం తీసుకున్న పట్టాలు ఎప్పుడు రద్దయ్యాయి. రెవిన్యూ కార్యాలయంలోని రికార్డులలో అసలు ఏముంది. మరొక అవసరానికి వినియోగించు కునేందుకు ప్రభుత్వం సదరు భూమిని కన్వర్షన్ చేసింది ఎప్పుడు. ఇలాంటి ప్రశ్నలకు అధికారులు సమాదానం చెప్పేందుకు కూడా సిద్ధంగా లేరు. విలువైన ఎర్రమట్టిని అక్రమార్కులు యదేచ్ఛగా తవ్వుకెళ్లిపోవడం కళ్ళారా చూస్తు న్నారు. నెలకు రూ. 40 లక్షల నుంచి రూ.50 లక్షల విలువైన ప్రకృతి సంపదను దోచేస్తున్నారు. అడ్డుకోవలసిన అధికార యంత్రాంగం మిన్నకుండిపోవడంతో అక్రమదారులు పేట్రేగిపోతున్నారు. కొండ పోరంబోకు భూముల నుంచి నిత్యం లక్షలు విలువ చేసే ఎర్రమట్టిని తరలించుకుపోతున్నా.. అధికారుల తనిఖీలు, కఠిన చర్యలు లేకపోవడం వెనుక అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆగని అక్రమాల పర్వం వెనుక మండలానికి చెందిన కొందరు బడా నాయకుల అన్నదండలు ఉన్నాయన్న ఆరోపణలు బహిరంగ రహస్యమే.

## గన్నవరం నియోజకవర్గానికి వంశీ సేవలు అమూల్యం

**పేద ప్రజల అభ్యున్నతే ఆయన నైజం: ఏపీ ఆర్ డి సి చైర్మన్ కనుమూరి**



హనుమాన్ జంక్షన్,ప్రజాపాలన ప్రతినిధి జూలై 22:: గన్నవరం నియోజకవర్గం తెంపల్లి లో జరిగిన సంఘటన పట్ల ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ స్పందించారని తెలుగుదేశం నాయకులు మాట్లాడే విధానం పద్ధతిగా లేదని ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు ( రాజబాబు ) ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమాన్ జంక్షన్ లో ఆయన కార్యాలయంలో వై.ఎస్.ఆర్. సి.పి,నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెంపల్లెలో జరిగిన సంఘటన పట్ల ఎమ్మెల్యే వంశీ మోహన్ ప్రత్యక్షంగా లేకపోయినా అప్రమత్తంగా ఉండి అధికారులను, ప్రజాప్రతినిధులను గ్రామానికి పంపి అహర్నిశలు కృషి చేస్తున్నారని అటువంటి ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు అయిన ఎమ్మెల్యే వంశీ మోహన్ ను తక్కువ చేసి మాట్లాడటం తెలుగుదేశం నాయకులకు తగదని హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షులు నక్కా గాంధీ మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీ మోహన్ అనారోగ్యంతో ఉండి కూడా ఇక్కడి పరిస్థితులు తెలుసుకుంటూ నిరంతరం కష్టపడుతుంటే పందిలా బలిసిన తెలుగుదేశం పోరంబోకు నాయకులు పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని వారి పిచ్చి వదిలిస్తామని అన్నారు.వై.ఎస్.ఆర్.సి.పి,జిల్లా నాయకులు చెరుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బాధితులను పరామర్శించడానికి వచ్చిన తెలుగుదేశం నాయకులు నల్ల కళ్లద్దాలు పెట్టుకొని పిక్నిక్ వచ్చినట్టు వచ్చారని ఎమ్మెల్యే వంశీ మోహన్ పట్ల పిచ్చి వాగుడు వాగితే చెప్పులతో బుద్ధి చెబుతామని అన్నారు. ప్రజలు చెప్పిన బుద్ధి చాలక పిచ్చెక్కినట్లు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరికీడు మాజీ సర్పంచ్ తవ్వా మూర్తి మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి గతంలో వచ్చిన 23 స్థానాలు కూడా రావని తెలిసి అందుకే వాళ్ళు కుట్రలు కుతంత్రాలతో వారి సమయాన్ని వెచ్చిస్తున్నారని విమర్శించారు. బాపులపాడు ఎం.పీ.పీ, ఎరగొర్ల నగేష్ తెలుగుదేశం నాయకుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు కొమరవల్లి కిరణ్ మూర్తి, సింగవరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంప ప్రాంతాలను పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి):కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ హిమాన్సుశుక్ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ22 మండలాలకు 19 మండలాలు వరద ముంపునకు గురైందని తెలిపారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బాధిత రైతుల పూర్తి సమాచారం సేకరించాలని ఆదేశించారు.వరద బాధిత రైతులను పంటల పెట్టుబడులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత అధికారులు వద్ద పూర్తిరికార్డ్ సమాచారం లేకపోవడం తో ఆగ్రహం వ్యక్తంచేశారు.వరద బాధిత రైతులకుపంటనష్టం పూర్తిగా వాటిల్లిందని ఎవరూ అధైర్య పడవద్దని అందరికీ నష్టపరిహారం అందుతుందని హామి ఇచ్చారు.నష్టపరిహారం చెల్లింపులలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు గాని,తహశీల్దార్ కార్యాలయం లో అవసరమనుకుంటే నేరుగా తనను సంప్రదించమని కలెక్టర్ తెలిపారు..

## విఠంరాజుపల్లి లోని సెయింట్ అన్స్ ఉషోదయ ప్రత్యేక పాఠాశాల నందు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



వినుకొండ జులై 22 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ మరియు వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ న్యాయవాదులతో కలసి వినుకొండ మండలము లో విఠంరాజుపల్లి వద్ద గల మూగ, చెవిటి, మానశిక వికలాంగుల సెయింట్ అన్స్ ఉషోదయ ప్రత్యేక పాఠాశాల నందు న్యాయ విజ్ఞాన అవగాహణ సదస్సు బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆరే సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించి వారి యెక్క సమస్యలను తెలుసుకొని తగు పరిష్కారాలు న్యాయమూర్తి తెలియచేశారు. కొంత మంది విద్యార్ధులకు సదరం సర్టిఫికెట్స్ రావడం లేదు అని నిర్వాహకులు న్యాయమూర్తి దృష్టికి తీసుకుని రాగా వారికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిర్వాహకులకు తగు సూచనలు చేసినారు. న్యాయవాది చెన్నకేశవ రెడ్డి పిల్లలకు కేకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు అరే సామ్రాజ్యం, పి వి రమణా రెడ్డి, కె చెన్నేకేసేవ రెడ్డి, పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, రామ్మోహన్ రావు,అమర్ బాబు,శ్రీను నాయక్, మహేశ్వర రెడ్డి, వరగాని శంకర్, అస్మతుల్లాఖాన్, సీనియర్ మరియు జూనియర్ న్యాయావాదులు పోలీసులు, కోర్టు సిబ్బంది,పాల్గొని ఈ కార్య క్రమాన్ని నిర్వహించినారు.

## అండర్ టన్నెళ్ళ పనులు అద్భుతం: కేంద్రమంత్రి నారాయణస్వామి



భీమవరం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ టన్నెల్ పనులు అద్భుతమని, వీటి నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేసిన కృషి అభినందనీయమని కేంద్ర సామాజిక, న్యాయసాధికారిత సహాయ మంత్రి ఏ. నారాయణస్వామి అన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన అండర్ టన్నెల్ పనులను పరిశీలించారు. జనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భీమవరంలో నిర్మిస్తున్న అండర్ టన్నెల్స్ దేశంలోనే అద్భుతంగా ఉన్నాయని అయితే వర్షం వచ్చినప్పుడు వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు తోడే విధంగా సెన్సార్ పంపింగును ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు. అండర్ టన్నెల్స్ వినియోగంలోకి వచ్చిన తర్వాత ఏడాదిపాటు రైల్వేశాఖ వీటిని మెయింటెన్ చేసి తర్వాత మున్సిపాలిటీకి అప్పగించే విధంగా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ టన్నెళ్ళ పనులలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పర్యవేక్షణ అద్భుతమని ప్రశంసించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను కలిసేందుకు మూడు గంటలకుపైగా ఎదురు చూశారంటే ఆయనకు నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ తెలుస్తుందని కేంద్ర మంత్రి అభినందించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అండర్ టన్నెళ్లు బాగా ఉపయోగపడతాయని గుర్తించి ఆదిశగా రైల్వే శాఖకు ప్రతిపాదనలు చేసిన వెంటనే పట్టణంలో అండర్ టన్నెళ నిర్మాణం చేపట్టినందుకు రైల్వేశాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కేంద్ర మంత్రి నారాయణస్వామి ఈ అండర్ టన్నెళ్ళను పరిశీలించి పలు సూచనలను చేయడం సంతోషకరమని అయితే జాతీయ రహదారి 165 నిర్మాణానికి సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్న దృష్ట్యా సమస్యలను కూడా పరిష్కరించి జాతీయ రహదారిని త్వరితగతిన నిర్మించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేంద్రమంత్రి నారాయణస్వామిని కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి అక్కడున్న సమస్యలు ఏమిటని ఎమ్మెల్యేను అడిగారు. కొంత మంది కోర్టుకు వెళ్ళడం వల్ల సమస్య కోర్టులో ఉందని తాను ఉన్నతాధికారులను కలిపిన సమయంలో కోర్టులో కేసులు వేసిన వారిచేత కేసులు ఉపసంహరించుకునే విధంగా వారితో మాట్లాడాలని తనలో చెప్పడం జరిగిందన్నారు. కానీ కేసులు వేసిన వారిలో కొంతమంది మాత్రమే కేసుల ఉపసంహరణకు ముందుకు వస్తున్నారని, మిగిలిన వారు రావడం లేదని కేంద్రమంత్రికి వివరించారు. దీంతో కేంద్ర మంత్రి మాట్లాడుతూ శాఖాపరంగా నివేదికను తెప్పించుకుని పరిశీలించి ఆపై సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కచ్చితంగా జాతీయ రహదారి 165ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవడం. జరుగుతుందన్నారు. ముందుగా కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు భూపతిరాజు శ్రీనివాసవర్మ, పాకా సత్యనారాయణ, జిల్లా నాయకులు ఉన్నమట్ల విసర్జి, పేరిచర్ల సుభాష్, కాయిత మరేంద్ర, రైల్వే ఉన్నతాధికారులు రంగరాజు, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, తహసిల్దార్ ఏవి రమణారావు, ఎంఈ శ్రీకాంత్, వైసిపి నాయకులు కామన నాగేశ్వరరావు, కందికు ఎడ్వర్డ్, ముద్దల కరుణకుమార్, నల్లం రాంబాబు, కొప్పర్తి వీరరాఘువులు, తిరుమాని ధనుంజయ, కోళ్ళ బాలకృష్ణ, చెన్ను దంటే, ఎఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేణు ఉడుగుల ని లైన్ లోకి తెస్తున్న ధనుష్!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ టాలీవుడ్ ని టార్గెట్ చేసాడా? కోలీవుడ్ రేంజ్ లో ఇక్కడా మార్కెట్ పై పూర్తి స్థాయిలో దృష్టి ప ఎడుతున్నాడా? అంటే అవుననే తెలుస్తోంది. ఇప్పటికే ధనుష్ తెలుగులో రెండు సినిమాలు లైన్ లో పెట్టిన సంగతి తెలిసిందే. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సార్ అనే సినిమా తో లాంచ్ అవుతున్నారు. తెలుగు-తమిళ్ లో ఈ చిత్రం తెరకెక్కుతుంది.ఇక రెండవ ప్రాజెక్ట్ శేఖర్ కమ్ములా దర్శకత్వంలో కమిట్ అయిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఈ సినిమానే ముందుగా ప్రారంభం కావాలని కానీ అనివార్యకారణాలతో వచ్చే ఏడాది కి వాయిదా పడింది. 2023 ఆరంభంలో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఇలా వరుసగా రెండు తెలుగు సినిమాలు కమిట్ అవ్వడంతో ధనుష్ తెలుగు మార్కెట్ పై ఎంత సీరియస్ గా ఉన్నాడో అద్దం పడుతుంది.తాజాగా మూడవ సినిమా విషయంలో కూడా ధనుష్ టాప్ మేకర్స్ తో చర్చలు జరుపుతున్నట్లు వెలుగులోకి వస్తుంది. యంగ్ డైరెక్టర్ వేణు ఉడుగుల దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి ధనుష్ పాజిటివ్ గా ఉన్నట్లు లీకులందుతున్నాయి. భూ సమస్యలు.. పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంతో సాగే స్టోరీ అని సమాచారం. ఇప్పటికే ధనుష్ కి కథ వినిపించారుట.అయితే ఇంకా ఫైనల్ వెర్షన్ వినాల్సి ఉందని ..ఆ తర్వాత అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించడానికి ముందుకొస్తున్నట్లు సమాచారం. దీంతో మరోసారి వేణు ఉడుగుల పేరు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారుతోంది. నీది నాది ఒకే కథ సినిమాతో వేణు దర్శకుడిగా పరిచయమైన సంగతి తెలిసిందే.ఆ సినిమాతో వేణుకి దర్శకుడిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత ఇటీవలే రానా హీరోగా తెరకెక్కించిన విరాట పర్వం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా కి పాజిటివ్ టాక్ వచ్చినా భారీ వసూళు సాధించలేదు. కానీ విమర్శకుల ప్రశంసలందుకుంది. అంటుపై ఓటీటీ రిలీజ్ తర్వాత సినిమా స్థాయి మారిపోయింది.నెట్ ఫ్లిక్స్ రిలీజ్ లో సినిమా కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అందుకే ఇప్పుడు ధనుష్ ని డైరెక్ట్ చేసే స్థాయికి రీచ్ అయ్యాడు. ఇన్నోవేటివ్ థాట్స్ ని ప్రోత్సహించడంలో ధనుష్ ముందుంటాడు. తమిళ్ లో ఇప్పటిరవకూ అలాంటి ప్రయోగాలు చేసి సక్సెస్ అయ్యాడు.

## చై 'థాంక్యూ'పై టాక్ ఎలా ఉంది?



నాగచైతన్య వరుస హిట్లతో జోరుమీదున్నాడు. మజిలీ-బంగార్రాజు-లవ్ స్టోరి చిత్రాలతో విజయాలు అందుకున్నాడు. అతడు కథానాయకుడిగా నటించిన థాంక్యూ ఈరోజు విడుదలైంది.విక్రమ్.కె.కుమార్ తెరకెక్కించిన ఈ మూవీపై రిలీజ్ ముందు ఆశించినంత బజ్ లేని సంగతి తెలిసిందే. ట్రైలర్ పోస్టర్లతో ఈ మూవీపై సరైన హైప్ ని తేవడంలో టీమ్ విఫలమైందని విమర్శలొచ్చాయి. ఎట్టకేలకు మూవీ ఈ శుక్రవారం విడుదలైంది. అయితే దీనిపై తొలి రిపోర్ట్ ఎలా ఉంది? ప్రివ్యూలు వీక్షించిన వారు ఏం చెబుతున్నారు? అంటే ..!థాంక్యూలో నాగచైతన్య కొంత వరకూ కొత్తదనం ప్రయత్నించాడు. ప్రేమమ్ తరహాలో నాగ చైతన్య తన 3 షేడ్ రోల్ లో అదరగొట్టాడు. త్రిపాత్రాభినయంలో విభిన్నంగా కనిపించాలని ప్రయత్నించినా అది ఏమంత కనెక్ట్ కాలేదు.ప్రథమార్థం కొంత బోర్ కొట్టినా కానీ.. అభిరామ్ గా చై ప్రేమసన్నివేశాల్లో ఆకట్టుకున్నాడు. ఇంటర్వెల్ బ్యాంగ్ ఆశించినంతగా వర్కవుట్ కాలేదు. ద్వితీయార్థంలో పోకిరి సీన్స్ ప్రధాన అస్సెట్. మహేష్ అభిమానులను ఇవి ఎగ్జయిట్ చేస్తాయి. ఇక సిస్టర్ సెంటిమెంట్ సీన్లు ఓకే.

## "విక్రమ్".. సక్సెస్ ఫుల్ గా మరో సాలిడ్ మైల్ స్టోన్ పూర్తి.!



లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా దర్శకుడు లోకేష్ కనగ్ రాజ్ కాంబోలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి అలాగే ఫహద్ ఫాజిల్ లాంటి విలక్షణ నటుల కలయికలో ఇండియన్ సినిమా దగ్గర ఒక క్రేజీ మల్టీ స్టారర్ గా వచ్చిన లేటెస్ట్ భారీ యాక్షన్ చిత్రం "విక్రమ్". మంచి అంచనాలు నడుమే రిలీజ్ అయ్యిన ఈ చిత్రం అన్నిటికి మించి భారీ సక్సెస్ ని నమోదు చేసి తమిళ నాట బాక్సాఫీస్ దగ్గర ఎన్నో ఏళ్లుగా పదిలంగా ఉన్న బాహుబలి 2 రికార్డ్స్ ను క్రాస్ చేసి ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది.వసూళ్లతో ఇప్పటి వరకు 430 కోట్లకి పైగా గ్రాస్ తో సెన్సేషన్ ని అందుకున్న ఈ చిత్రం సక్సెస్ ఫుల్ గా మరో సాలిడ్ మైల్ స్టోన్ ని కంప్లీట్ చేసుకుంది. తమిళ నాట ఈ సినిమా 50వ రోజుని విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నట్టు మేకర్స్ తెలియజేసారు. ఇంకా ఆశ్చర్యకర అంశం ఏమిటంటే మన తెలుగు స్టేట్స్ లో కూడా పలు చోట్ల విక్రమ్ ఇప్పటికీ థియేటర్స్ లో రన్ అవుతుంది. మొత్తానికి అయితే విక్రమ్ తో గ్రాండ్ కం బ్యాక్ ని కమల్ అందుకున్నారని చెప్పాలి. ఇంకా ఈ సినిమాలో సూర్య సాలిడ్ కామియో రోల్ చేయగా అనిరుద్ సంగీతం అందించాడు.

## భీమ్లా నాయక్ తరహా లో 'ఎఫ్ 3' స్ట్రీమింగ్ ప్లాన్స్




స్టార్ హీరోల సినిమాలు థియేటర్ రిలీజ్ కోసం జనాలు ఎంతగా వెయిట్ చేస్తున్నారో ఆ సినిమాల యొక్క ఓటీటీ స్ట్రీమింగ్ కోసం కూడా అదే స్థాయిలో వెయిట్ చేస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.హీరోల ఫ్యాన్స్ ఓటీటీ లో మళ్లీ మళ్లీ చూడటం కోసం వెయిట్ చేస్తూ ఉంటే.. కొందరు థియేటర్ లో టికెట్ల రేట్ల వల్ల చూడలేక పోవడం వల్ల ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు.ఈమధ్య కాలంలో సినిమాలు మూడు నాలుగు వారాల్లోనే స్ట్రీమింగ్ అవుతున్నాయి. దాంతో థియేటర్ స్క్రీనింగ్ కు చాలా మంది ఆసక్తి చూపడం లేదు. అందుకే విడుదల అయిన 50 రోజుల తర్వాతే డిజిటల్ స్ట్రీమింగ్ చేయాలనే నిర్ణయానికి టాలీవుడ్ రావాలని భావిస్తుందనే వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగానే ఎఫ్ 3 సినిమా ను 50 రోజుల తర్వాత మాత్రమే డిజిటల్ స్ట్రీమింగ్ కు సిద్ధం చేశారు.నేటి నుండి ఎఫ్ 3 సినిమా ను ప్రేక్షకులు ఓటీటీ లో స్ట్రీమింగ్ కు అవకాశం దక్కింది. ఈ సినిమా మొదట నెట్ ఫ్లిక్స్ లో మాత్రమే స్ట్రీమింగ్ అవ్వబోతుందనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత సోని లివ్ లో స్ట్రీమింగ్ అన్నారు. తాజాగా రెండింటిలో కూడా స్ట్రీమింగ్ చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. రెండు ఓటీటీ లు కూడా ఎఫ్ 3 ని స్ట్రీమింగ్ చేస్తున్నాయి.ఆ మధ్య భీమ్లా నాయక్ సినిమా రెండు ఓటీటీ ల్లో స్ట్రీమింగ్ అయ్యింది. రెండు ఓటీటీ ల్లో కూడా మంచి వ్యూస్ ను.. రన్ టైమ్ ను దక్కించుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఎఫ్ 3 ని కూడా నెట్ ఫ్లిక్స్ మరియు సోనీ లివ్ లో కూడా స్ట్రీమింగ్ చేస్తున్నారు. ఈ రెండు కూడా తెలుగు లో ఎక్కువ ఆధరణ లేని ఓటీటీ లే. కనుక ఎఫ్ 3 కారణంగా ఆ రెండు ఓటీటీ ల ఖాతాదారుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు అంటున్నారు.

## వారసుడి పాత్ర పై మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్




తమిళ్ సూపర్ స్టార్ విజయ్ మొదటి తెలుగు సినిమా 'వారసుడు' బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ పూర్తి అవుతున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ లో రెండు షెడ్యూల్స్ ను ముగించిన యూనిట్ సభ్యులు తదుపరి షెడ్యూల్ కోసం రెడీ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయి. తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.ఒకే సారి తమిళ్ మరియు తెలుగు లో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. రెండు భాషల కోసం వేరు వేరు నటీ నటులను వినియోగించడం తో పాటు కొన్ని సన్నివేశాలను ప్రత్యేకంగా రెండు వర్షన్ లకు వేరు వేరు గా చిత్రీకరిస్తున్నారట. అందుకోసం చిత్రీకరణకు కాస్త ఎక్కువ సమయం పడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇక ఈ సినిమా లో విజయ్ పాత్ర పై సర్వత్రా చర్చ జరుగుతోంది.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సినిమా లోని కొన్ని ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో విజయ్ స్టూడెంట్ గా కనిపించబోతున్నాడట. ఆ తర్వాత వ్యాపారవేత్త గా కనిపిస్తాడని కూడా తెలుస్తోంది. ఒక ఫుడ్ యాప్ కు సంబంధించిన డిజైనర్ గా విజయ్ ఈ సినిమా లో కనిపించబోతున్నాడని.. సమాజం కోసం అతను చేసే పనికి కొందరు అడ్డు తగులుతూ ఉండగా వారి ఆట కట్టించే పాత్రలో విజయ్ కనిపిస్తాడని అంటున్నారు.హీరోగా విజయ్ ఇప్పటి వరకు ఎన్నో విభిన్నమైన పాత్రల్లో నటించాడు. పలు సినిమాలు తెలుగులో డబ్ అయ్యాయి. కాని ఏ ఒక్కటి కూడా తెలుగు లో కమర్షియల్ విజయాన్ని అందుకోలేక పోయాయి. దాంతో విజయ్ నేరుగా తెలుగు సినిమా ను చేయాలనే ఉద్దేశ్యంతో వారసుడు సినిమా ను చేస్తున్నాడు.ఈ సినిమా ను దిల్ రాజు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ సినిమా ను విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. వారసుడు సినిమా పై తెలుగు లో కంటే ఎక్కువ తమిళంలో బజ్ ఉంది. విడుదల సమయంకు ఇక్కడ కూడా బజ్ క్రియేట్ చేసేలా దిల్ రాజు ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది.ఈ సినిమా సక్సెస్ అయితే విజయ్ ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి. కనుక ఈ సినిమా సక్సెస్ అవ్వాలని ఆయన అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. దర్శకుడు వంశీ పైడిపల్లి గత చిత్రం తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఈ సినిమా చేస్తున్నాడు. కనుక ఫలితం తప్పకుండా పాజిటివ్ గా ఉండే అవకాశాలు ఉన్నాయి.

## మా హీరోలు మల్టీస్టారర్ అంటే భయపడుతున్నారు



బాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరో ఎవరు అంటే తడుముకోకుండా ప్రతి ఒక్కరు టక్కున చెప్పే పేరు అక్షయ్ కుమార్. ఈయన సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా ఏడాదికి అరడజను చొప్పున ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాడు. ఈ ఏడాది లో ఇప్పటికే ఆయన సినిమా లు బ్యాక్ టు బ్యాక్ వచ్చేశాయి. మరి కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.ఇంత బిజీ హీరో తాజాగా కాఫీ విత్ కరణ్ టాక్ షో లో సమంత తో కలిసి పాల్గొన్నాడు. ఆ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను అక్షయ్ కుమార్ కరణ్ తో పంచుకున్నాడు.సమంత తో అక్షయ్ షో కు హాజరు అవ్వడానికి కారణం.. పాపులారిటీ సర్వే లో హీరోల్లో అక్షయ్.. హీరోయిన్స్ ల్లో సమంత నెం.1 గా నిలిచారట. అందుకే వారిద్దరిని కలిపి షో కు పిలిచినట్టుగా కరణ్ మాటల ద్వారా అర్థం అయ్యింది.ఇక అక్షయ్ కుమార్ బాలీవుడ్ మల్టీ స్టారర్ సినిమాల గురించి మాట్లాడుతూ... హిందీ హీరోలు చాలా మంది మల్టీస్టారర్ సినిమాలను చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. ముఖ్యంగా పెద్ద హీరోలు మల్టీ స్టారర్ అన గానే భయపడుతున్నారు. అసలు కథ లు కూడా వినకుండానే మల్టీ స్టారర్ అనగానే నో చెప్పేస్తున్నారు. ప్రస్తుతం తాను కరణ్ తో కలిసి ఒక సినిమాను నిర్మించేందుకు వెయిట్ చేస్తున్నాను. ఆ సినిమా లో రెండో హీరో కావాల్సి ఉంది. ఆ పాత్ర కోసం ఇప్పటి వరకు మాకు హీరో లభించడం లేదు. యంగ్ హీరోలు.. సీనియర్ హీరోలు ప్రతి ఒక్కరు కూడా మల్టీ స్టారర్ అంటే పెద్దగా ఆసక్తి చూపడం లేదు.. పైగా ఎలాంటి ఫలితం వస్తుందోనన్న భయం వారిలో కనిపిస్తుందని అక్షయ్ అన్నాడు.సౌత్ లో మాత్రం మంచి కథలతో మల్టీ స్టారర్ లు వస్తున్నాయి. హిందీ స్టార్ హీరోలు సోలో హీరో కథలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడంతో పాటు రొటీన్ కథలు చేయడం వల్లే సినిమా లు పెద్దగా ఆడటం లేదు అనే అభిప్రాయంను అక్షయ్ కుమార్ వ్యక్తం చేశాడు. అక్షయ్ కుమార్ వ్యాఖ్యలకు బాలీవుడ్ స్టార్స్ నుండి ఏమైన స్పందన వస్తుంది అనేది చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com